Registered No. 1118

విడిపత్రిక అణా.

# ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 24-5-42 ఆదివారము MADRAS, SUNDAY MAY 24, 1942 ★ No. 54

భావసంచారి
తమాషా-ఖులాసా

కెర్చినుంచి రష్యనుల
ఉపసంహారణం

# ఖార్కోవువద్ద చావుబ్రతుకుల పోరాటము

## జర్మనుసైన్యముల తీవ్రప్రతిఘటన

### మరికొన్నిప్రదేశములను రష్యనులు ఆక్రమించుకొనిరి

### కర్చిద్వీపమునుండి రష్యనుసైన్యములు ఉపసంహరింపబడెను

మాస్కో, మే 24:—

"కర్చి ద్వీపకల్పమునుండి రష్యనుసైన్యములు ఉపసంహరించుకొనబడెను" అని శనివారము రాత్రి సోవియటు అధికారులు గావించినప్రకటనయందు వెల్లడించిరి.

23 వ తేదీన, ఖార్కోవురంగమున రష్యనుసైనికపంక్తులపై, జర్మనులు అనేకసారులు తీవ్రమగుదాడులను సాగించిరి. రష్యనుసైన్యములు వాని నన్నిటిని పూర్తిగ తిరుగగొట్టుటయేగాక, కొన్నిప్రాంతములలో, శత్రులపై భయంకరమగు తిరుగుదాడుల జరిపిరి. ఇచట, ఇజాం-చార్వెంకోవో ప్రాంతములయందు, ఉభయపక్షములకును చాల దారుణమగు పోరాటము చెలరేగెను. కాని ఇచటగూడ శత్రుదాడు లన్నియును వెనుకకు కొట్టివేయబడెను.

### కర్చి ద్వీపకల్పమునుండి ఉపసంహారము

కర్చి ద్వీపకల్పమునుండి రష్యను సైన్యముల ఉపసంహారమునుగురించి సోవియటు సైనికాధికారుల ప్రకటన ఇంకను ఇటుల దెలుపుచున్నది. రష్యను కేంద్రసైనికాధికారకార్యాలయమువారి ఉత్తరువులను శిరసావహించి, కర్చి ద్వీపకల్పమునందలి, రష్యనుసైన్యములు ఆప్రాంతమునంతను ఖాళీచేసి, నదలిరిచ్చినవి. ఈ సైన్యములును, వానికి సంబంధించిన ఆయుధసామగ్రి అంతయును గూడ సురక్షితముగ వెనకకు చేర్చబడెను. ఈ ఖాళీచేయు సైనికచర్య లన్నియు సంపూర్ణమగు క్రమశిక్షణతో జరిగినవి.

### జర్మనులు చాలమైళ్లు వెనుకకు కొట్టబడిరి

ఖార్కోవు రంగమునందు ఒక భాగము అగు ఇజాం— బార్వెంకోవో ప్రాంతమున రష్యను సైనికపంక్తుల భేదించి లోనికి చొచ్చుకొని వచ్చుటకు జర్మనుసైన్యముల 22 వ తేదీన బ్రహ్మాండమగు ప్రయత్నములు గావించిరి. గాని అవన్నియునుగూడ నిష్ఫలమయ్యెను. రష్యనుసైన్యము లటుపిమ్మట తిరుగుదాడుల సాగించి, శత్రుసైన్యములను చాలమైళ్లు వెనుకకు కొట్టినవి.

మరియొకరంగమున జర్మను సైన్యములకును, రష్యనులకును మధ్య ఒక చిన్న నదియున్నది. రష్యనుసైన్యములు ఆకస్మికముగ, ఒకచోట ఆ నదినిదాటి రెండవతీరమునకు చేరి, అచట స్థావరముల నేర్పరచుకొని బలపరచుకొనినవి. అచ్చటనుండి ఇక మీద శత్రులపై దాడులు సాగింపబడును.

మరియొకప్రాంతమున, జర్మనులు చాల బలపరచుకొని, తమసైనికచర్యలకు ఆయువుపట్టగు దుర్గము గనుపయోగించుకొనుచున్న ప్రదేశముకొరకు ఉభయపక్షములకు గూడ 22 వ తేదీన అతిదారుణమగు పోరాటము జరిగెను. తుదకు సోవియటు సైన్యము లా ప్రదేశమును ఆక్రమించుకొనినవి. జర్మనుసైన్యము లీప్రదేశమునుండి పారిపోవుచు, రకరకపు ఫిరంగులను, చాల మరఫిరంగులను ఒక వైర్‌లెస్ యంత్రమును వదలిపెట్టిపోయెను. ఈ ప్రాంతమున మరియొక శత్రుదాడిని తిరుగగొట్టుచు, ఒక్క రష్యనుపటాలము, 200 మంది జర్మనులను చంపెను. చాల ఆయుధసామగ్రిని గూడ పట్టుకొనెను. దక్షిణరంగమున మరియొకప్రాంతమున జర్మనులు ఒక చిన్నవదినిదాటుటకు ప్రయత్నించిరి. కాని 200 సైనికులను కోల్పోయినపిదప, వారా ప్రయత్నమును విరమించుకొనవలసివచ్చెను.

క్రాలినిన్ రంగమున జరిగిన పోరాటమున జర్మనులు 100 సైనికులను రకరకాంకులను, 4 ఫీల్డుబాటరీ (ఫిరంగులు) లను కోల్పోయిరి.

లెనిన్‌గ్రాడురంగమున, శత్రుసైనికశిబిరములకు వెనుక శత్రులకు తోడరగల్గించుచున్న గోరిల్లాపటాలములు 500 జర్మను సైనికులను ఒక పటాలమును పూర్తిగ నిర్మూలించెను. ఒక మిలిటరీరైలుబండిని పడగొట్టెను. ఒక మందుగుండు గిడ్డంగిని పేల్చివేసెను. మూడువంతెనలను ధ్వంసమొనర్చెను.

22 వ తేదీ విమానయుద్ధములయందు 50 జర్మనువిమానములు ధ్వంసమొనర్చబడెను. 14 రష్యనువిమానములు నష్టమైనవి.

### "అతిదారుణ మగు పోరాటము"

#### జర్మను ప్రకటన

బర్లిను, మే 23:—

"ఖార్కోవు రంగమున జరుగుచున్న మహాయుద్ధమునందు, జర్మనుసైన్యములు దుర్భరమగు కష్టముల నోర్చి, తమయావచ్చక్తిని ఉపయోగించి బ్రహ్మాండమగు ప్రయత్నము లొనర్చవలసి వచ్చుచున్నది." అని, జర్మను ప్రధాన సేనానాయక కార్యాలయంవారు నేడు గావించిన ప్రకటనయం దంగీకరించిరి. "ఈ దారుణయుద్ధమున, గమనింపవలసినది, పోరాటముయొక్క తీవ్రతయేగాదు. దీనికితోడు, ఎండవేడిమి గూడదుస్సహమగుచున్నది. మొన్న యెండవేడిమి 86 డిగ్రీలున్నది. ఇదివర కీకాలమున నీ ప్రాంతమున ఇంతవేడిమి చాల అరుదు."

"రష్యనులు ప్రతిదినమును కొత్త కొత్త సైనికపటాలములను, టాంకుదళములను యుద్ధరంగములలోనికి గుప్పించుచున్నారు" అని జర్మనుప్రకటన దెలుపుచున్నది.

### మూడురోజులలో 15000 నష్టం

మాస్కో, మే 23:—

ఖార్కోవురంగమున, సోవియటుసైన్యములు తాము ఆక్రమించుకొనిన ప్రదేశములలో ఇపుడు తమ స్థావరములను బలపరచుకొనుచున్నవి. కాని, ఇట్లనుటలో ఖార్కోవునగరముపై రష్యనుదాడి తాత్కాలికముగ ఆగినదనిగాని, పోరాటము పడలెననిగాని తలంపరాదని సోవియటుఅధికారులు దెలుపుచున్నారు.

ఈపోరాటములలో జర్మనులు అపారమగు సైనికబలమును ఆయుధయంత్రములను గూడ గోల్పోయిరి. ఒక్కమూడురోజుల పోరాటమునానే 15 వేల జర్మనుసైన్యము హతమయ్యెను. ఇంత నష్టమైనను, జర్మనులు ఒక్క అంగుళమైనను ముందునకు రాజాలకపోయిరి.

### "చావు-బ్రతుకులపోరాటము"

ఖార్కోవురంగమున, జర్మనుసైన్యములకును, రష్యనుసైన్యములకును నిన్నటిదినమున (22 వ తేదీ) బ్రహ్మాండమగు ఘోరయుద్ధము ప్రారంభమైనది. చావో-బ్రతుకో ఈపోరాటమున తేలవలెనను కృతనిశ్చయముతో నుభయపక్షములును పోరాడుచున్నవి. ఈపోరాటమున రష్యనులు చాల శత్రుదుర్గములపై ఒక్కమారుగ నురికి, శత్రుబలముల నన్నిటిని నిర్మూలించి వాని నాక్రమించుటకు ప్రయత్నించుచున్నారు. పాపోరాటమున ఉభయపక్షములును గూడ తమకున్నసైన్యములను అసంఖ్యాకములగు టాంకులను, శతఘ్నులను, విమానములను అన్నిటినిగూడ ఒకేమారుగ తెచ్చి ఉపయోగించుచున్నారు; అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

గత 10 రోజులలో జర్మను లీయుద్ధమున చాల బలముల గోల్పోయిరి. అందుచే, ఇంతవరకును దాచియుంచుకొనిన మూలబలములనుగూడ బయటకు దెచ్చుకొని రష్యనులవేగమును నిరోధించుట కుపయోగించుకొనుచున్నారు. ఎన్నిటాంకులు నష్టమైనను లక్ష్యపెట్టక, జర్మనులు ఇంకను, ఒకొక్కచోట 50, 60 చొప్పున పెద్దపెద్దటాంకుల నుపయోగించుచున్నారు. జర్మనుప్రతిఘటన ఇంకను చాల దుర్భేద్యముగ నున్నది.

### జర్మను నష్టములు

ఖార్కోవురంగమున సోవియటు విమానవిజయములగురించి, మాస్కో రేడియో నేడు (శనివారంరాత్రి) ఇటుల దెలుపుచున్నది. గత 24 గంటలలో 105 శత్రుటాంకులు 25 విమానములు, 216 లారీలు, మిలిటరీ సప్లయిబండ్లు 10 విమానధ్వంసక ఫిరంగులు 8 ఫ్రెంచిఫిరంగులు, 48 శత్రువిమానములు ధ్వంసమొనర్చబడెను. పెయ్యిమంది నాజీ సైనికులు అధికారులు హతులైరి.

### యుక్రేన్ ఆధిపత్యం - యెనలిస్టు విమర్శ

లండను మే 23:—

రష్యనుయుద్ధమునుగురించి, "యెనలిస్టు" విమర్శించుచు, ఇటుల దెలుపుచున్నాడు: గతవారమురోజులలోను, రష్యాయం దుభయపక్షములును అనుసరించుచున్న పద్ధతులు, గత మహాసంగ్రామమునందలి ఫ్లాండర్సు యుద్ధమునుపోలియున్నవి. దీనివలన, రష్యా పోరాటము, ఈ వత్సరాంతమువరకుగూడ సాగును. జర్మను సైనికబలములు, సంపదలు గూడ ఈ పోరాటమునందు పూర్తిగ నష్టమైపోయి, తుదకు జర్మనీ అలసిపోవును. అందుచే మిత్రమండలికిది చాల అనుకూలము.

జర్మనులు కాకేసియాను ఎన్నటికైననుచేరవలెనంటే, జర్మనులు ఇపుడు తమ స్వాధీనమున నున్న యుక్రేన్ ప్రాంతపు రైల్వేలను తమ స్వాధీనమునానే యుంచుకొనగలగవలెను. వానిని రష్యనులు స్వాధీనపరచుకొనినయెడల జర్మనులు ఆశలకు స్వస్తి చెప్పుకొనవలసినదే. ఖార్కోవుయుద్ధ ఫలితములు, ఈ రైల్వేల ఆధిపత్య సమస్యను ఇటో ఇటో నిర్ణయించవలెను. మధ్య యుక్రేన్ ప్రాంతము (ఖార్కోవు)న శత్రులు తమ ఆధిపత్యమును నెలకొల్పుకొనగల్గినదనేగాని, కాకేసియాపైకి దాడి సాగించుట ప్రమాదకరము. ప్రస్తుతము ఖార్కోవు రంగమున, ఉభయ పక్షములును గూడ పదిదినముల బ్రహ్మాండమగు పోరాటముచే అలసి, ప్రస్తుతము వేగమును తగ్గించి తమ వత్తులను భర్తీ చేసుకొనుచున్నటు లున్నది: కాని, త్వరలోనే రష్యనులు తమ సైన్యములను పునర్నిర్మాణ మొనర్చుకొని, శత్రు సైనికపంక్తులపై పడుదు రనుటకు సందేహము లేదు.

## లిబియారంగము

### శత్రుస్థావరములపై విమానదాడులు

కైరో, మే 23:—

ఇవాళటి మధ్యప్రాచ్య సైన్యాధికార ప్రకటన యిట్లు తెలిపినది:—

"దక్షిణప్రాంతమున ఒక శత్రుశతఘ్ని దళమును యెదిరించి చెదరగొట్టితిమి. మా యూబగస్తీ చర్యలుతప్ప చెప్పదగిన ఇతర విశేషములు లేవు".

మధ్యప్రాచ్య విమానశాఖవా రిట్లు ప్రకటించిరి:—

"నిన్నపగలు మన బాంబర్లు మర్సూబా, డెర్నాలోని శత్రువిమానాశ్రయములపై దెబ్బతీసినవి. అదేప్రాంతమున ఫైటరు విమానసంచలనము హెచ్చుగా నుండెను. గురువారంరాత్రి శత్రుఫైటర్లతో పోరాటమునందు, మనఫైటర్లు మూడుజర్మను ఫైటర్లను కూల్చినవి. మర్సూబాలోని విమానావతరణభూములపై మరల బాంబులు వేయబడినవి. ఆ రాత్రియే మరి కొన్ని బాంబర్లు బెంఘాజీప్రాంతముపై దాడి జరిపెను. ఇవాళ ఉదయం ఆలెగ్జాండ్రియా పడమటకోస్తా దాటిరాయత్నించిన ఒక జర్మనుబాంబరును మన విమానములు అటకాయించి, వానిని సముద్రములోనికి కూల్చివేసినవి. మే 22 క్రవారం ఉదయమున మాల్టాలో శత్రువిమానసంచలనము తక్కువగా నుండెను. మనఫైటర్లు ఒక జర్మను ఫైటరును కూల్చినవి. యీ అన్నిచర్యలకు వెళ్లినవాటిలో మనఫైటర్లు వాలుగు తిరిగి రాలేదు".

## పశ్చిమ, దక్షిణ ఇంగ్లాండులో బాంబులు

### స్వల్పనష్టము

లండను, మే 23:—

శనివారంనాడు విమానమంత్రివర్గమువారిట్లు ప్రకటించిరి:—

ఇవాళమధ్యాహ్నం పశ్చిమ, దక్షిణ ఇంగ్లాండులో శత్రువిమానములు కొద్దిబాంబులను పడవేసినవి. ముగ్గురికి స్వల్పగాయములైనవి. కొద్దినష్టము కలిగినది. ఒక శత్రువిమానము నాశనముచేయబడెను.

## స్మట్సు సేనాని 72 వ జన్మదినం

### చర్చిలుప్రధాని సందేశం

లండను, మే 23:—

దక్షిణాఫ్రికా ప్రధాని స్మట్సు సేనాని 72 వ జన్మదినసందర్భమున అభినందనముల బంపుచు చర్చిలు ప్రధాని యిట్లుదెల్పెను:—

"నా ప్రియమిత్రమా, నీ యీజన్మదినసందర్భమున నా శుభాకాంక్షను స్వీకరింపుడు. నీవారంకను మనముభయులమును అనుసరించిన మార్గమునానే చిరకాలము అనుసరించెదరు గాక!" బ్రిటనునుంచి యింకను యెందరో అభినందన సందేశములబంపిరి. రాయలు సొసైటీ ఆఫ్ ఆర్ట్సువారు స్మట్సుసేనానికి ఆల్బర్టుమెడలు నిచ్చిరి.

## అమెరికా యుద్ధవిమానములు

### గుర్తులలో మార్పు

వాషింగటను, మే 24:—

అమెరికా యుద్ధవిమానములకు యిదివరలో ఎట్టివిరలయము, రెక్కగుర్తుగా ఉండేది. ఇప్పుడు దానిని జపానువిమానములతో పొరపాటు పడకుండా నీలంవలయం మధ్య ఒక తెల్లనిచుక్క ఉండేట్లు మారుస్తున్నారు. ఈ క్రొత్తగుర్తు యుద్ధవిమానము లన్నింటికి ఉండునని న్నిట్టి, తెల్లతోక గుర్తులు గూడా తీసివేయబడినట్లును యుద్ధశాఖవారు ప్రకటించుచున్నారు. జపానువిమానములకు వారిం జయింపువలయ నుండును. అందువల్ల నైరుతి పసిఫికురక్షణలో ఒక్కొక్కపుడు చిక్కుగా నుండెను. గాన యీమార్పు చేసిరి.

## విమానవిధ్వంసకాభ్యాసములు

### టర్కీలో ప్రమాదము

అంకారా, మే 23:—

మార్మారా సముద్రములోని నౌకలనుండి విమానవిధ్వంసకాభ్యాసము జేయుచు కాల్చిన ఫిరంగివలన ఇస్తాంబులులో ముగ్గురు చనిపోయినట్లు తెలియుచున్నది. పదునాల్గుమందికి గాయములు తగిలెను. అయిదుగురికి బలమైనవి తగిలెను. తొమ్మిదిమందికి చికిత్స చేసి యింటికి పంపిరి.

## సెయింటున జెయిరుపై దాడి

### బ్రిటిషువిమానములు ఫ్రాన్సువైకి వెళ్లుట

లండను, మే 23:—

శనివారంనాడు విమానమంత్రివర్గ ప్రకటన ఇట్లు తెలిపినది:—

"సెయింటున జెయిరులోని శత్రుజలాంతర్గామి స్థావరముపై నిన్నరాత్రి మన బాంబరువిమానములు దాడిజరిపినవి. శత్రుసముద్రములలో నీటిమందుగనులు నాటబడినవి. మనవిమానము లేవీ నష్టంకాలేదు."

శనివారంఉదయం ఉత్తరఫ్రాన్సుపైన బ్రిటిషు విమానవిహారంలో ఒక శత్రుఫైటరు నాశనంచేయబడినదని తెలిసినది. రెండు బ్రిటిషుఫైటర్లు తిరిగిరాలేదు.

## మాల్టావై విమానదాడి

### ఆక్సిసు బాంబులకు నష్టం

మాల్టా, మే 23:—

గత 24 గంటలలో మాల్టాపై జరిగిన విమానదాడి సందర్భమున ఒక ఆక్సిసు బాంబరు మూడుఫైటర్లు నాశము జేయబడెను. మూడుబాంబర్లు, వాలుగుఫైటర్లు దెబ్బతినెను. (రాయిటరు)

## హాలిఫాక్సు ప్రభువు

వాషింగ్టను, మే 23:—

బ్రిటిషు ప్రతినిధి హాలిఫాక్సు ప్రభువు ఆగస్టులో లండను పోవున్నట్లును మూడువారములు పనియున్నట్లును, రెండువారములు విశ్రాంతి గొనునట్లును శనివారము నాడు రాయిటర్ విలేఖరితో చెప్పెను.

## తెంగ్సుంగు తూర్పున చైనీయ పురోగమనము

### తూర్పు చెకియాంగులో దారుణ యుద్ధము

### జపానువారు చువాన్సీలంకను ఆక్రమించిరి

చుంకింగు, మే 23:—

శనివారంరాత్రి చైనీయ అధికారప్రకటన ఇట్లు తెలిపినది:—

పాత ప్రయాణి కరస్తాలోని కలాంచిఅను ఆయువుపట్టును ఆక్రమించిన తర్వాత, చైనీయులు పడమరగా ముందుకుసాగి, బర్మా రస్తా ఉత్తరమున యూనానులో ఒక పట్టణమైన టెంగ్సుంగుతూర్పున ఇంకా అనేక ముఖ్యస్థలములను ఆక్రమించిరి. శత్రువుకు చాలా జననష్టం కలిగించిరి.

తూర్పు చేకియాంగులో జపానువారు ఆ రాష్ట్రపు ముఖ్యపట్టణమైన కిన్వాకు ఈశాన్యమున నున్న కియంచేలు, యివూల దగ్గర దిగుచూ చురుకుగా దాడులు జరుపుచున్నారు. తీవ్ర యుద్ధము జరుగుచున్నది. రైలుమార్గం మీదనున్న జపానుసేనలు మొదట ఒక్కుమ్మడిగా యివూ సమీపమున చైనీయ స్థావరములపై దెబ్బతీసి, తర్వాత అనేకచిన్న దళములగాచీలి, దొంగతనంగా ప్రవేశింపయత్నించిరి. చైనీయులు ఆదాడులను తీవ్రశక్తిని ప్రయోగముతో ఎదిరించి తర్వాత ఫన్నీపోటులతో దూకిరి. జపానువారు యుద్ధక్షేత్రమున రెండువేల మంది హతులను వదలిపోయిరి.

చియంటాంగునది ఉత్తరతీరము వెంట నదుచుచున్న జపానీయులను కియంచే ఉత్తరమున చైనీయులు ఎదిరించుచున్నారు. జపానువిమానములు చైనీయస్థావరములపై నిరంతరము బాంబులు వేయుచుండెను.

ఫూకియాంక్ రాష్ట్రములో జపానుయుద్ధనావలుకోస్తాపాడుగున లంకలపై విస్తారంగా దాడులను జరుపుచున్నవి.

### చువాన్సీలంకను జపానువారాక్రమించుట

మిన్‌నదీ ముఖప్రాంతమునన్నున్న చువాన్సీ లంకపై జపానువారా శతఘ్నులు తీవ్రంగా ప్రయోగించుటవల్లను, విమానముల తీవ్ర బాంబులవల్లను ఆ లంకలోని చైనీయ దుర్గరక్షకులు అక్కడినుండి ఉపసంహరింపవలసి వచ్చెను.

### ఫూచోవగైరా పట్టణములపై బాంబులు

జపాను విమానములు ఫూచో, మామాయి, డాపింటాంగులపైనకూడా బాంబులు వేసినవి.

ఫూచో అగ్నేయమున పింగ్టాంగు లంకలో దిగుటకుకూడ జపానీయులు ప్రయత్నించిరి గాని ఆజట్టును చైనీయదుర్గరక్షకులు తరిమివేసిరి. 21 జపానుయుద్ధనావలు ఫూచో దగ్గర సాంటు, పింగ్టాంగు నాన్సీజ్ లంకలపై శతఘ్నులను ప్రయోగించినవి.

### ఇతర పట్టణములపై బాంబులు

శుక్రవారంనాడు జపానువిమానములు చైనీయనగరములపై దాడి జరపినవి. చేకియాంగులో బాంబుచేయబడిన నగరములు పట్టణములలో కిన్వాకా చూచో గూడ ఉన్నవి. కాంటన్ హాంకో రైలుమార్గాన నున్న హాన్యాంగుమీద కూడ బాంబులు వేయబడినవి, కియాంగ్సీలో నాంచాంగు, సింగ్పెంగుతో సహా అనేక ప్రదేశములు కూడ బాంబుచేయబడినవి.

### జపానువారు టుంగ్లూ ఆక్రమించుట

చేకియాంగు రంగమున జపానువారు టుంగ్లూను ఆక్రమించిన మీదట దక్షిణముగా సాగిరి. అక్కడ వారికి అడ్డుతగిలెను. చూకీదక్షిణముననే ఒకటచో, ఇవూకుతూర్పు పడమర శత్రువును చైనీయులు ఎదిరించుచున్నారు.

## శత్రుబాంబర్ల నాశనము

### లే, రాబాలులపై మిత్రమండలి విమానదాడి

లండను, మే 23:—

ఆస్ట్రేలియాలో మిత్రమండలి సైన్యప్రధానకార్యాలయప్రకటన యిట్లు తెలిపినది:—

న్యూగినీ:— లేలో మన విమానములు శత్రు విమానాశ్రయములపైన శత్రునావలపైన దాడిజరిపినవి. నేలమీదనుండిన రెండు శత్రుబాంబర్లు నాశన మొనర్చబడినవి. హార్బరులో ఒకటాంకరు అమితంగా నష్టపరుపబడెను. 8 జపాను ఫైటర్లు అడ్డగింప యత్నించినవి. అందులో అయిదు కూల్చివేయబడినవి. మన విమానము లన్నీ తిరిగివచ్చినవి. న్యూబ్రిటను రాబాలుపై మిత్రమండలివిమానములు జరిపిన దాడివల్ల అక్కడి విమానాశ్రయంలోనుండిన ఆరు బరువుబాంబర్లు చాలా పాడయినవి. హార్బరులోనుండిన ఒక రవాణానావ కదలలేనిస్థితికిరాగా వదిలిపెట్టబడెను. శత్రు అదుయత్నమునిష్ప్రయోజనమైనది.

# మెక్సికో యుద్ధప్రకటన

## కాంగ్రెసు ఆమోదమే మిగిలియున్నది

### మెక్సికను నేనలు బయటికి పంపబడవు

### అక్సిసు జాతీయుల బహిష్కారము

మెక్సికోసిటీ, మే 23:—

అక్సిసు దేశములపై యుద్ధ ప్రకటనను ఆమోదించవలసినదని ప్రెసిడెంటు కమాచో కాంగ్రెసును కోరినాడు.

పగలంతా ఆదుర్దాగా గడచినది. యుద్ధ ప్రకటన సిద్ధమైంది. పంతకం మాత్రమే తరవాయి అని తెలిసియుండెను. ఈ ఆదుర్దా స్థితిలో నిన్నరాత్రి చాలాసేపైన తర్వాత పైసంగతి ప్రకటింపబడెను. ప్రెసిడెంటు కాంగ్రెసు సమావేశమును పిలిచినాడు. అప్పుడు అంత్యనిర్ణయము జరుగును.

మెక్సికను మంత్రివర్గము నాలుగు గంటల సేపు చర్చించినమీదట యుద్ధం ఇంచుమించు ప్రకటింపబడినది. కాంగ్రెసు ఆ ప్రకటనను ఆమోదించులోపల వచ్చేవారంనుండి మెక్సికో అధికారరీత్యా అక్సిసు రాజ్యములతో యుద్ధస్థితియం దున్నదగును.

అక్సిసువారికి మెక్సికను మంత్రివర్గము యిచ్చిన జవాబు యుద్ధము. "ఓక్సాకా" అనే స్టీమరు ముంచబడినవార్త శుక్రవారం రాత్రి మాత్రమే ప్రకటింపబడెను. కాని అది వెరాక్రూజునుండి హవానాకు బయలుదేరి నెల అయినది గాబట్టి, దానిని కనీసం రెండు వారాలక్రిందటనే ముంచియుందురు.

మంత్రివర్గమువారు నాలుగు గంటలసేపు ప్రత్యేక సమావేశము జరిపినమీదట "అక్సిసు వారితో యుద్ధస్థితి ఏర్పడినదని అధ్యక్షుడు శాసనం చేయుటకు ఆతనికి మన రాజ్యాంగ ప్రణాళిక పద్ధతిగా అధికారం ఇచ్చుటకు గాను" కాంగ్రెసు అసాధారణ సమావేశమును పిలువవలసినదని ప్రెసిడెంటు కమాచో ఆజ్ఞాపించెను.

మెక్సికో శాసనముల ప్రకారము కాంగ్రెసు పదిదినములలోగా సమావేశం కావలెను. గాని జరూరునుబట్టి సోమవారమో, మంగళవారమో, సమావేశము కాగలదు. అప్పుడు అక్సిసుపై యుద్ధం ప్రకటించునటకు ఏమీ సందేహము లేదు. అగ్నియుద్ధ వ్యవహారములను మాజీ అధ్యక్షుడు కార్డెనాస్ నడుపును. కాని వాటి స్వరూపమును రహస్యంగా నుంచుట సహజము.

ఈలోగా, అక్సిసు జాతీయుల ద్రవ్యము ఎక్కువగా డాలర్ల రూపకంగా నున్నవి. కాబట్టి ఆ డబ్బును వారు తీసుకొనకుండ జేయుటకుగాను యునైటెడుస్టేట్సు డాలరు చెక్కులను అంగీకరించకూడదని మెక్సికో ప్రభుత్వము మెక్సికను బాంకులకు నిషేధాజ్ఞ నిచ్చినది.

### మెక్సికనుసైన్యం బయటికి పంపబడదు

మెక్సికను సైన్యము తమ దేశమును రక్షించునుగాని బయటకు పంపబడదని మెక్సికను సైన్యస్టాఫ్ ప్రధాని జెనరల్ గాల్వడారు సాంచెజ్ ఇవాళ చెప్పెను.

### అక్సిసుజాతీయుల బహిష్కారము

మెక్సికోలో అక్సిసు జాతీయులు బహిష్కరింపబడుచున్నారు. హోటళ్లలోకి రాకూడదనిన్నీ, వస్తే ఏమీ యివ్వమనిన్నీ నోటీసులు వేసినారు. రెండోటాంకరు ముంపుతో దేశమంతా అట్టుడికిపోయింది. తొమ్మిది దినాలక్రిందట ఒక విదేశ రేవునుండి టాంపికోకు బయలుదేరి, చేరదలచిన సమయం మించిన మూడోటాంకరు "టక్సుపాన్" గురించి వార్తలేదు. ముంచబడిన మొదటిటాంకరు పోర్ట్రిలోడు లాసోలో మిగిలినవారిని మర్యాదచేయుచున్న విధమునుబట్టి ప్రజావైఖరి గమనించవచ్చును. మెక్సికో సరిహద్దున లారెడోలో ప్రతిచోట వారిపట్ల సానుభూతి ప్రదర్శనములు జరిగినవి. వారికి ముఖ్యపట్టణంలో స్వాగతి మిచ్చుటకు ఆదివారంనాడు పెద్ద ప్రదర్శనము జరుగనున్నది. ముంచబడిన రెండవటాంకరు 6 వేల టన్నుల ఫాంజోడి ఆరోలో 20 మంది మిగిలి బతికినారు అని విదేశాంగమంత్రి పాడిల్లా అధికారరీత్యా ప్రకటించినాడు. ఆ టాంకరు ముంపువార్తను ధ్రువపరుస్తూ, బుధవారం రాత్రి 10 గంటలకు ఫ్లాస్కిడో కోస్తా ప్రాంతమున అది జరిగినదని పాడిల్లా చెప్పెను. మిగిలినవారిలో ఎవ్వరికినీ ప్రమాదకరమైన గాయములు కలుగలేదు. వారిని యునైటెడు స్టేట్సు కోస్తారక్షకులు నీటినుండి రక్షించిరి. వారు కీలెస్టులో దిగిరి. మియామీలోని మెక్సికను కౌన్సలు వారిని చూచుటకు అక్కడకు వెళ్లెను.

## దక్షిణాఫ్రికాలో బాంబు ప్రేలుళ్లు

### రైల్వేలైను ధ్వంసంచేయు యత్నం

కేపుటౌను, మే 23:—

నిన్న శుక్రవారం రాత్రి జోహాన్సుబర్గులోను, రాండుజిల్లాలోను మరి మూడు బాంబులు ప్రేలెను. ప్రెటోరియా, జోహాన్సుబర్గులమధ్య టెలిఫోనుతీగలు కోసివేయబడెను. జోహాన్సుబర్గుకు పదిమైళ్ల దూరంలో ఉన్న క్లెనుదనివద్ద నీటి గొట్టములకు నష్టము గలిగెను. జోహాన్సుబర్గుకు 22 మైళ్ల దూరములోనున్న రూడుపోర్టువద్ద ఒక విద్యుచ్ఛక్తి స్థావరమునకు దెబ్బతగిలెను. కాని కేబల్సుమాత్రం నష్టపడలేదు. అక్కడ దగ్గరలోనే రైల్వేలైనుమీద పైము బాంబు కనిపించెను. అది నిష్ప్రయోజకము చేయబడెను.

న్యూగినీ:— లేలో మన విమానములు శత్రు విమానాశ్రయములపైన శత్రునావలపైన దాడిజరిపినవి. నేలమీదనుండిన రెండు శత్రుబాంబర్లు నాశన మొనర్చబడినవి. హార్బరులో ఒకటాంకరు అమితంగా నష్టపరుపబడెను. 8 జపాను ఫైటర్లు అడ్డగింప యత్నించినవి. అందులో అయిదు కూల్చివేయబడినవి. మన విమానము లన్నీ తిరిగివచ్చినవి.

## వైమానిక శిక్షణ

### కెనడా సభ ముగింపు

ఆటవా, మే 23:—

మిత్రమండలి వైమానిక శిక్షణసభ శుక్రవారంతో యిక్కడ ముగిసినది. ఈ సభ మూలంగా యీ శిక్షణ విశేషము లన్నియు పూర్తిగా ఒక దేశము వారికంకితో మాట్లాడుకొనుట కవకాశము గలిగెను. ఇందు పాల్గొన్న దేశముల ప్రభుత్వములకు యీ సభ రహస్యనివేదికను బంపబడును. మిత్రమండలి దేశములను కలిసి వైమానికశిక్షణ యేవిధంగా జరుగవలెనో యీ సభలో నిపుణు లందరు నాలోచించిరి. ఉత్తర అమెరికాలో యిందులకు గాను ఒక ఉపసంఘము నెలకొల్పబడును. ఇందు అమెరికా, బ్రిటను, కెనడా ప్రతినిధులుందురు. ఈ శిక్షణ విషయముల నీఉపసంఘము సలహాల నిచ్చుచుండును. (రాయిటరు)

### బాత్‌లో చర్చిలనష్టము

బాత్, మే 23:—

జర్మనీపైన బ్రిటిషువిమానములు జరిపిన దాడులకు "ప్రతిక్రియ"గా జర్మను విమానములు బాత్ నగరముపై జరిపిన దాడిలో బాంబుప్రేలుళ్లధాటికు బాత్‌లోనున్న అద్భుతమైన ఆబీ (ప్రార్థనామందిరము)లోని అందమైన గాజు కిటికీలన్నీ బద్దలయినవి. తూర్పుకిటికీ చాలా పెద్దదిగాబట్టి దానికి "ఇంగ్లాండు లాంతర", అని పేరువచ్చింది. ఆ భవననిర్మాణము 15 వ శతాబ్దములో 7 వ హెన్రీ రాజ్యకాలమున ప్రారంభింపబడినది. ఆబీలోని చర్చియిల్లు పూర్తిగా నాశనమైనది. యింకా అనేకచర్చీలు పాడయినవి. లేదా నాశనమైనవి. జార్జియన్ శిల్పకళానిర్మాణములకు బాత్ ప్రశస్తిగాంచినది. అందులో కొంత నాశనమైనది.

## దొంగతనం ఆచూకి తీయుట

### అనుమాన మున్నవారిని హింసించిరను ఆరోపణ

### వలివేరు గ్రామమునసబు ప్రభృతులపై కేసు

(స్వకీయవిలేఖరి)

భీమవరం, మే 21:—

ఇటీవల కైమైళ్ళ మారములో గల వెలివర్రు అనే గ్రామంలో శ్రీ గాదిరాజు సుబ్బరాజు అనే వారింట దాదాపు 25 కోసుల విలువగల వస్తువు ఒకటి పోయినది. గ్రామమునసబు గారయిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి ద్వారా యీ విషయము భీమవరం పోలీసువారికి రిపోర్టు చేయబడెను. పోలీసువారు సదరు రిపోర్టు నందుకొని దర్యాప్తుకై వెళ్లి యీలోగ మునసబుగారి తండ్రియైన శ్రీ సుబ్బరాజుగారు, మునసబుగారు, సోదరులు, మరికొందరు కలసి ఉండి పరిహద్దు గ్రామసివారులో నివసిస్తూ యున్న మందులవాళ్ళను అనుమానించి, వెలివర్రు తీసుకువెళ్లి వివరాలు చెప్పవలసిందనిన్ని నిర్బంధించి కొట్టి బాధలను అట్టిరని ఆరోపింపబడినది.

యీ వార్త భీమవరం పోలీసువారి చెవిని పడి పడగానే వారు గ్రామమునకు వచ్చి, సుబ్బరాజు, మునసబుగార్లను, మరికొందరితో సహా అరెస్టుచేసి, ఐ. పి. సి. 330, 147, 323 వగైరా శిక్షలక్రింద నేరము రిజిస్టరుచేసి జామీనుపై వారందరిని విడుదల చేసిరి. పోలీసువారు మందుల వార్ల చేతి ముద్దాయిలను సుత్తింపు చేయించుటకు, తాలూకా మేజస్ట్రేటుగారు సి. ఆర్. పి. సి. 164 క్రింద స్టేటుమెంట్సు రికార్డు చేయడము జరిగినది. కేసునుగూర్చి పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

## కైకలూరుతాలూకాలో ఆంధ్రోద్యమ ప్రచారము

### గ్రామాలలో జిల్లానాయకుల సంచారము

కైకలూరు, మే 21:—

ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులైన శేకుమల్ల రామచంద్రరావుగారు, జిల్లా ఆంధ్రసభ కన్వీనరు డాక్టరు మస్తేవి శ్రీరంగాచార్యులుగారున్నూ గుడివాడతాలూకా ఆంధ్రసభ కార్యదర్శి తాడినాడ రామమోహనరావుగారు కైకలూరుతాలూకాలోని గ్రామములందు పర్యటన మొనర్చుచూ నిన్న సాయంకాలము కైకలూరుగ్రామములో జహీరంగసభ జరిపి ఆంధ్రరాష్ట్రావశ్యకత, ఆంధ్రోద్యమము గురించి ఉపన్యసించిరి. సదరు సభకు శ్యోస్యుల పురుషోత్తంగారు అధ్యక్షతవహించిరి. గ్రామ, తాలూకా ఆంధ్రసభలు నిర్మాణము గావింపబడి యీ దినమవ వారు ఏకగ్రీవముగా కార్యవర్గమునకు ఎన్నుకోబడిరి.

తాలూకా ఆంధ్రసభకు గుడివాడ సూర్యనారాయణగారు అధ్యక్షులు, గుడిపాటి సూర్యనారాయణగారు ఉపాధ్యక్షులు, కామినేని పట్టాభిరామయ్య, వేంపాటి వెంకటేశ్వరరావు, పండ్రంగి శ్రీరామమూర్తిగారులు కార్యదర్శులుగాను, కాశిభొట్ల నారాయణమూర్తి, కోకా బుగ్గయ్య, పరిమి పిచ్చయ్య, మాగంటి రాధాకృష్ణయ్య, అల్లూరి సుబ్బరాజు, కుంభకోణం రంగాచార్యులు, ఉప్పులూరి ముత్తరాజుగారలు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి.

పైజిల్లానాయకులు తాలూకాలోని గోపవరము, వరహాపట్నం, రాచపట్నం, సీతంపల్లి, దొడ్డపట్ల, రామవరము, పల్లెవాడ, భుజబలపట్నము, గోనెపాడు, తాడినాడ, ఆటపాక గ్రామములయందు పర్యటన మొనర్చిరి. తాలూకాలోని మిగత గ్రామములను రేపటినుండి దర్శించెదరు.

## వ॥గో॥ జిల్లా రాజపుత్రసమాజ వార్షికసమావేశము

ఏలూరు, మే 20:—

వ॥ గో॥ జిల్లా రాజపుత్రసమాజ వార్షిక సమావేశము మొన్నటియుదయం శ్రీ పెన్మత్సపెద్దిరాజు, ఎం. ఎల్. ఏ గారి గృహమందు శ్రీ పి. రామరాజుగారి అధ్యక్షతన జరిగియుండెను.

కార్యదర్శి శ్రీ మంతెన రామచంద్రరాజుగారు సమాజవార్షిక నివేదిక చదివి సమర్పించుచు, గతసంవత్సరము సమాజంవారు సుమారు రు 1300/-లను క్షత్రియ విద్యార్థుల విద్యాభివృద్ధికి వేతనములక్రింద యొసంగిరని దెల్పిరి.

శ్రీ పండిత సత్యనారాయణరాజుగారిని తమ గౌరవాస్థానకవిగా నియమించినందులకు శ్రీ జయపూర్ మహారాజావారి నభినందించుచూ యొకతీర్మానమున్నూ, రాబోవు సమాజవార్షికసభకు శ్రీ జయపురం మహారాజావారిని అధ్యక్షులుగా ఆహ్వానించు మరొక తీర్మానమున్నూ ఆమోదింపబడెను.

(స్వ. వి.)

## ఇంపీరియలు బాంకి ద్రవ్యాపహరణం కేసు

### నిందితులకు శిక్షలు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, మే 22:—

ఇంపీరియలు బాంకి బరంపురం శాఖలో అకౌంటుగ వున్న శ్రీ భగవాను పాడిగారు నేవింగ్సు బాంకి కరెంటుల అకౌంటులనుండి రు. 11990 రూప్యములు అపహరింపబడినవని ఆరోపణ ననుసరించి పూర్వపు బాంకి సబ్ అకౌంటెంటు సి. యస్. వెంకటేశ్వర్లు హెడ్ కాషుకీపరు కె. వి. రాఘవరావు, సీనియరు కాషియరు వి. శశిభూషణం మిల్లు మూనేజరు తంగుడు నరసింహమూర్తి వర్తసలు మాచెర్ల తరిణయ్య యం. కాళిదాస్ ప్రభృతుల పైకేసు పెట్టబడెను.

పూరి గంజాము సెషన్సుజడ్జి రాయబహదరు రమేశచంద్రమిత్రగారు ఈ విచారణపలితీర్పు చెప్పిరి.

ఈద్రవ్యాపహరణవిషయమై నిందితులు అక్రమసంఘంగ ఏర్పడి కుట్రపలికి దనిపార్జీషీటులో గావింపబడిన ఆరోపణను జడ్జిగారు అంగీకరించలేదు. ఒకటవ నిందితుడు మాజీ సబ్ అకౌంటెంటు పి.యస్. వెంకటేశ్వర్లు తప్ప మిగత ముద్దాయి లందరు నిర్దోషులని జడ్జిగారు వదలివేసిరి.

ఐ. పి. సి. 409, 471 సెక్షనుల క్రింద మొదటి నిందితుడు నేరస్తుడని నిర్ణయించి జడ్జిగారు 5 సంవత్సరముల శిక్ష 7000 రూప్యముల జరిమానా విధించుచు తీర్పు చెప్పిరి.

జరిమానా వసూలైనచో అందులో రూ 6490 రూప్యములు బాంకికి పరిహారంగ ఇవ్వవలెనని తీర్పు చెప్పబడినది.

## శ్రీమతి వంగల నరసాబాయిగారు

### బి. యస్. సి. పరీక్షలో ప్రథమమున ఉత్తీర్ణురాలగుట

బెజవాడ, మే 22:—

వంగల శివరామ్ముగారి (లక్నో విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రోపాధ్యాయులు) సమీప బంధువులైన శ్రీ మట్టూరి కృష్ణారావుగారి మనుమరాలైన వంగల నరసాబాయిగారి లక్నో విశ్వవిద్యాలయంలో బి. యస్సీ పరీక్షలో మొదటితరగతిలో యూనివర్సిటీ స్టుగా ప్యాసైనట్లు తెలియవచ్చినది. ఇట్టి ప్రథమశ్రేణిలో ప్యాసుఅయినందుకు యూనివర్సిటీనుండి మూడు బంగారుపతకములను పొందిరి.

శ్రీమతి నరసాబాయిగారికిని, మద్రాసు ప్రభుత్వ ప్రధానకార్యదర్శియైన శ్రీ కోటి రామమూర్తిగారి కుమారునికిని వివాహము మద్రాసులో జరుగనున్నది. నరసాబాయిగారి వయస్సు 19 సంవత్సరములు. వరుడు పాలేనవరి ఇన్ క్రమ్‌టాక్సు ఆఫీసరుగా పనిచేయుచున్నారు. (ప్ర. వి.)

## జిల్లాలలో ఆంధ్రమహాసభల నిర్మాణము

### గడువుకాలము అధికముచేయబడుట

బెజవాడ, మే 21:—

ఆంధ్రమహాసభ వ్యవహర్త ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మహాసభానియమావళి 7 వ నిబంధన ననుసరించి ఇంకను ఆంధ్రసభలు యేర్పడని జిల్లాలలో మహాసభనిర్మాణము పూర్తిగావించుటకుగాను 9-3-42 తేదీన యిచ్చిన వాయిదా గడువును 31-7-42 తేదీవరకు అభివృద్ధివాయిదాగా పొడిగించుచూ, ఈనెల 17, 18 తేదీలలో రాజమండ్రియందు సమావేశమైన కార్యనిర్వాహకవర్గమువారు తీర్మానించియున్నారు. కనుక ఆయాజిల్లా సమావేశకర్తలు త్వరజేసి మహాసభానిర్మాణమును పూర్తిగావింపవలయు నని కోరడమైనది. ఆయాజిల్లాలలో ఏర్పడిన గ్రామఆంధ్రసభలలోని సాధారణసభ్యుల జాబితాలను తయారుచేసి వానితోబాటు గ్రామ ఆంధ్రసభల కార్యనిర్వాహక వర్గముయొక్కయు, తాలూకా ఆంధ్రసభల సాధారణ, కార్యవర్గ సభ్యులయొక్కయు, జిల్లా ఆంధ్రసభల సభ్యులు, కార్యనిర్వాహకసభలయొక్కయు జిల్లా ఆంధ్రసభనుండి ఎన్నుకొనబడు రాష్ట్ర మహాసభా స్థాయిసంఘసభ్యుల యొక్క పట్టికలను పైగడువులోపుగా ఈ కార్యాలయమునకు చేరులాగున బంపవలయును నని హెచ్చరించుచున్నాము.

## యుద్ధావసరములకు చేనేతసరకులు

### మంగళగిరి చేనేత పారిశ్రామికులలో నూలు కమిషనరు సంభాషణలు

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, మే 18:—

యీ రోజు సాయంత్రం మద్రాసు ప్రభుత్వ నూలు కమిషనరుగా రగు శ్రీ కె.టి. పాయ్ ఐ. సి. యస్. గారు చేనేత సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారుగారితో యిచ్చటికి విచ్చేసిరి.

యుద్ధావసరములకు కావలసిన "డోసుటె" "మజరి" "డప్టరు" "బ్యాండేజి" "గాజ్" వగైరా రకముల వస్త్రములను యిచ్చట చేనేత పారిశ్రామికులచేత తయారు చేయించు నిమిత్తము చూపించిరి. యిచ్చటి చేనేత ప్రముఖులను రావించి, రాధారి బంగాళాలో సభ యేర్పాటు చేయించే విషయములను గురించి చర్చించిరి.

చెన్నరాష్ట్ర చేనేతసంఘం తరపున సంఘాధ్యక్షులగు శ్రీ దామర్ల రమాకాంతరావు యం. ఏ. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగార్లు నూలు కమీషనరుగారి కొక విజ్ఞప్తిని అందజేసిరి.

## మంతెనవారిపాలెంలో కొట్లాట

### క్షత్రియులపార్టీతగవుల పరిణామం

నిడుబ్రోలు, మే 21:—

మంతెనవారిపాలెంలో క్షత్రియకులస్థులలోగల రెండుపార్టీలవారికిని పొలంవద్ద తగాదాగలిగి యిరుపార్టీలవారికి రైటింగు జరిగినది. చాలామందికి గొడ్డలిదెబ్బలు, కర్రదెబ్బలవల్ల తలకాయలు పగిలినవి, కొందరికి బలమైనదెబ్బలు తగిలినవి.

దెబ్బలుతగిలినవారు నిడుబ్రోలు హాస్పిటలులో చికిత్సపొందుచున్నారు.

ఈరైటింగువిషయమునుగురించి చందోలు పోలీసువారు విచారణ జరుపుచున్నారు. ఇంతవరకు యిరుపార్టీలలో ఎవరిని అరెస్టు చేయలేదు. (స్వ. వి.)

## పరిచ్యుతుడు

(3 వ పేజీ తరువాయి)

తాటికాయలంత అక్షరాలతో యీ కవితకు సంబంధించిన ప్రసంగంవుండేది. ఆ ఖరీదు విసుగెత్తి బైరన్ స్వదేశాన్ని విడిచి పారిపోయేడు. ఇతను పారిపోయినా యితన్ని వంటాడే దుష్ప్రచారకులు యీ కవిని వదలరు. ఈ నీలివార్తలు బైరనుకు అమితమైన పరితాపాన్ని ఆ వేదనను కలిగించేయి. ఈ సమయంలో యితను వ్రాసిన "ఛిల్లన్ హైదీ" మొదలైన పద్యాలలో యీ కవియొక్క వేదన మనకు స్పష్టమవుతుంది. కవిజీవితంలో సంభవించే ఒడుదుడుకులను అనుభవించి కావ్యధోరణి యెలామారుతుందో బైరన్ కవిత్వంలో మనకు స్పష్టమవుతుంది. ఖండాంతరాల్లో యితనిలాగే కష్టపడైనానాఅవస్థలూ పడుతూన్న షెల్లీ కవి బైరన్ కలుసుకున్నాడు. వీరంతా కలిశాక్యకల్పనలో ఒక నూతన మార్గాన్ని సృష్టిద్దామనుకున్నారు. అంతలోనే ఒకవాడు షెల్లీ పిక్నిక్‌కువెళ్లి వస్తూన్న పడవ మునిగిపోవడంచేత, అతను ప్రాతికదేహాన్ని త్యజించేడు. షెల్లీ మృతితోపాటు వారి సమష్టిసమాలోచన కూడా నశించిపోయింది

ఆనాటి దేశపరిస్థితులలో కొన్నిమార్పులు కలిగేయి. అని బైరన్ జీవితంలోకూడా మహాతీవ్రమైన పరిణామాన్ని కలుగజేసేయి. గ్రీసుదేశం టర్కీబారినుండి తప్పించుకుని, తనస్వాతంత్ర్యాన్ని స్థాపించుకోడానికిపూనుకుంది. ఆ మహాసమరంలో గ్రీసుకు సాయంచేసి ఆదేశానికి విమోచన కలుగజెయ్యాలని బైరన్ సంకల్పించుకున్నాడు. అతను సంకుచితమైన మోహపాశాల్ని సడలించుకుని, అసాధారణమైన ధీశక్తితో రాచకార్యాల్ని చక్కబెట్టేడు. అతని త్యాగశక్తి, ధీపటిమ, నాటి నాయకులకే ఆశ్చర్యాన్ని కలుగజేసేయి. బైరన్ గజయోధుడాడు. పెద్దతుపాను చెలరేగి సముద్రమంతా అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ యితను చాలాసూరం యీదు, నిర్జీతప్రదేశాన్ని చేరుకుని, అక్కడ తగిన కట్టుబిట్టాల్ని చేసేడు. గ్రీకులు యితని పాయాన్ని మెచ్చుకుని బైరన్ కి "కమాండర్" (సర్వసేనాని) పదవిని కూడా యిచ్చేరు. ఇంతలో మృత్యుదేవత క్రూరదంష్ట్రాలితో యీ వీరకవిని కబళించింది. ఆ సమరంలో కానరాకుండా వున్నవరకూ పనిచేసి 1824 వ సంవత్సరం ఏప్రిల్ 19 వ తేదీన వీరస్వర్గాన్ని అధిష్ఠించిన మహాకవి బైరన్". అని ఆ ఉపన్యాసకుడు తన ప్రసంగాన్ని ముగించేడు. సభ్యులంతా పర్వ సూచకమైన కరతాళధ్వనులను చేసేరు. అధ్యక్షుల ముగింపు మాటలతోనూ కార్యదర్శి కృతజ్ఞతా నివేదనతోనూ సభ జయప్రదంగా ముగిసింది.

## కలకత్తా ట్రాంపనివారి సమ్మె

### అంతమైనది

కలకత్తా, మే 23:—

తగాదాలో ప్రభుత్వమువారు నిర్ణయము గావించుటకు ఉభయపక్షముల నంగీకరించుటచే మూడు రోజులనుండియు జరుగుచుండిన ట్రాముపనివారిసమ్మె నేటిరాత్రి అంతమయ్యెను. రేపు ఉదయము (శనివారము) అన్ని మార్గములలోను ట్రాములు నడుచునని తెలుచున్నారు.

సమ్మె సమాప్తముచేయు నిర్ణయమును పనివారు యూనివర్సిటీ హాలులో జరిగిన సభలో గావించిరి. ఈసభయందు ప్రధాన మంత్రి ఫజ్లులహక్కు, డా॥ శ్యాముప్రసాదముఖర్జీ, డక్కా నవాబుగార లుపన్యసించిరి.

బర్తరఫైన 4 పనివారిని రేపటిలోగా చేర్చుకొందురనియు, ప్రతిపనివానికి రాబోవు జీతముతోబాటు 2 నెలల జీతము అడ్వాన్సుగా నిత్తురనియు మంత్రులు పనివారికి తెలిపిరి.

## సమ్మెదారులు పనులలో చేరిరి

కలకత్తా, మే 23—

నిన్నరాత్రి ట్రాంపనివారు గావించినసిద్ధాంతమును సర్దించి, సమ్మెదారులు నేడు ఉదయము పనులలో చేరిరి. నేడు ఉదయము 8 గంటలకు ట్రాములు యథాప్రకారము గా నడవ నారంభించెను. (ఆ. ప్రె)

## కంపెనీల రికార్డులను సురక్షిత ప్రదేశములకు మార్చుట

న్యూఢిల్లీ, మే 23:—

కంపెనీల సందర్భమున ప్రభుత్వమువారు షెడ్యూలు ఆఫ్ ఇండియా రూల్సుకు ఒక సవరణ గావించుచున్నారు. ఈ సవరణలో ఈ క్రిందివిషయములు కలవు:—

(1) కంపెనీల రిజిస్ట్రేమనుకు సంబంధించిన పత్రముల నన్నిటినిగాని, కొన్నిటినిగాని రిజిస్ట్రారు తీసుకొని వెళ్లి తనకు సురక్షితమనితోచిన తావులో నుంచవచ్చును. మరియు ఈ పత్రముల తనిఖీ తాత్కాలికముగా నాపియుంచవచ్చు. నుసర్టిపికెట్లిచ్చుట ఈపత్రములనకళ్లిచ్చుటగూడ ఆయన ఆపవచ్చును.

(2) రిజిస్టర్డు కంపెనీలు తమ రిజిస్టర్లను, లెక్కపుస్తకములను ఇతరపత్రములను సురక్షితమైన తావులకు తీసుకొని పోవచ్చును. ఇట్లు చేసిన కంపెనీలు సాధ్యమైనంతత్వరలో రిజిస్ట్రారుకు తెలుపవలెను.

## రామకృష్ణ మిషన్ స్టూడెంట్సు హోమ్

మదరాసు, మే 23:—

అనాథబాలురకొరకు ఆశ్రమస్కూలు పెట్టవలెనని మైసూరులో జరిగిన సమావేశపు తీర్మానమును మద్రాసులో జరుగనున్నది. నరసాబాయిగారి వయస్సు 19 సంవత్సరములు. వరుడు పాలేనవరి ఇన్ క్రమ్‌టాక్సు ఆఫీసరుగా పనిచేయుచున్నారు. (ప్ర. వి.)

## అసాంతో కాంగ్రెస్ వైద్యదళం

సిల్చార్, మే 22:—

ఇద్దరు డాక్టర్లు, ఒక కాంపౌండరు, ఒక మగనర్సు, నల్గురు వాలంటీర్లు, కొన్ని మందులతోనూ, వైద్య పరికరాలతోనూ ఇవాళ ఇక్కడకు వచ్చారు. స్థానిక కాంగ్రెసు నేతలు, మార్వారీసంఘంవారల సహాయంతో వైద్యదళంవారు శరణార్థులకు చికిత్సా సౌకర్యాలు సాగించారు.

## ప్రతిఇంటిలోను ట్రంచీలు

### సిల్చారు డిప్యూటి కమిషను ఉత్తరువు

సిల్చారు, మే 22:—

ప్రతిఇంటిలో స్లిట్ ట్రంచీలను త్రవ్వవలయునని అస్సాంలోని సిల్చారు నగరపు డిప్యూటి కమిషనరుగారు ఉత్తరువు ప్రకటించిరి.

## శ్రీమతి మీరాబెన్

కటకం, మే 23:—

శ్రీమతి మీరాబెన్, కటకంజిల్లా కాంగ్రెసుసంఘాధ్యక్షులు శ్రీమతి మాలతీచౌదరి గారలతో చుట్టుప్రక్కల గ్రామాలకు పోయి ప్రజలు భీతిచెందవలదని మహాత్మాగాంధీ చెప్పిన సందేశాన్ని అందజేసి, నిన్న మళ్లీ కటకం తిరిగి వచ్చింది.

## అత్యల్పధర ఏప్రిల్-మే 171-12-0

,, ,, జూలై-ఆగస్టు 178-4-0

నేటిదినం బొంబాయి పత్తిమార్కెటులో ప్రారంభమున ధరలు స్థిరముగనుండెను. మధ్య ధరలు కొద్దిగ తగ్గెను గాని మార్కెటు యాయుపరికి ధరలు స్థిరపడెను.

### బొంబాయి పంటలు

బొంబాయి, మే 23 —

| | | |
|---|---|---|
| గోధుమలు | (సెప్టెం) | రూ 6-4-0 |
| అవిసెగింజలు | (సెప్టెం) | రూ 7-5-0 |
| వేరుసెనగలు | (మే) | రూ 50-1-0 |

(ఆ. ప్రె)

## బొంబాయి ఎక్సుచేంజి మారకము

బొంబాయి, మే 23:—

| | |
|---|---|
| లండన్‌ద్వారా (తయారు) | షి 1/5-31/32 |
| కిమీందు బ్యాంకి బిల్లు | షి 1/5-31/32 |
| న్యూయార్కు టి. టి. | 1/6-9/32 |
| అలుకడ | 332¾ టు 332-1/4 |

## బంగారు వెండి ధరలు

బొంబాయి, మే 23:—

| | |
|---|---|
| పంకశాలబంగారు తయారు తు 1-కి | 48-15-0 |
| మొదటి వాయిదా (న్యూటితో) | 48-13-0 |
| రెండవ వాయిదా ,, | |
| వెండి 100 తులములకు తయారు | 80-15-0 |
| మొదటి వాయిదా (న్యూటితో) | 77-15-0 |
| ఎబరను 1-కి | 37-8-0 |

ఎప్పటికప్పుడు హాజరు ¼% వడ్డీ

## బొంబాయి మార్కెటు

(అసోసిటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 23:—

బొంబాయి స్టాపనస్సుచేంజి మార్కెటు నేడు మూయబడెను.

## లండను మార్కెట్టు

(రూ: స్పె. కేబిల్)

లండను, మే 23:—

ఈ వారంలో స్వల్పవాయిదాలకు బుణము సులభముగ దొరకుచుండెను. రాబోవు వారపు ట్రెజరి బిల్లులకుగాను 1440 లక్షల పౌనులకు దరఖాస్తులు పంపబడెను. 750 లక్షల పౌనులకు అల్లాటు చేయబడెను. రేటు 1 పౌనుస్టర్లింగ్ పెన్నీలు. రాబోవు వారమునకు 150 లక్షల పౌనులకు దరఖాస్తులు కావలెనని ప్రకటింపబడినవి. వాల్‌స్ట్రీటు వ్యాపారం అస్థిరముగ నుండెను.

## విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

### లండను మారకము

లండను, మే 23:—

| తంతెమీద | కడపటిధర | నేటిధర |
|---|---|---|
| లండను-న్యూయార్కు | 4.02-1/2 | 4.02-1/2 |
| ,, | 4.03½ | 4.03½ |
| ,, మాడ్రిడ్ | 40.5 | 40.5 |
| ,, మాంట్రియల్ | 4.43/4.47 | 4.43/4.47 |
| ,, బరక్ | 17.3/17.4 | 17.3/17.4 |
| ,, బొంబాయి(కొ) | 1/6-31/32 | 1/6-31/32 |
| ,, బొంబాయి (వి) | 1/6-1/32 | 1/6-1/32 |

### న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 23

| | శుక్రవారము క్లోజింగు | శనివారము క్లోజింగు |
|---|---|---|
| జూలై | 19.18/19.18 | 19.19/19.19 |
| అక్టోబరు | 19.40/19.40 | 19.41/19.41 |
| డిసెంబరు | 19.55/19.55 | 19.56/19.56 |
| జనవరి | 19.59/19.59 | 19.60/19.60 |
| మార్చి | 19.70/19.71 | 19.73/19.73 |
| మే | 19.80/19.80 | 19.83/19.83 |
| మధ్యరకము హాజరు | 20.72 | 20.78 |

July (Highest) 19.25 at 11.52

,, (Lowest) 19.12 at 10.03

### న్యూయార్కు మారకం

న్యూయార్కు, మే 23:—

| | |
|---|---|
| కెనుకటి ముగింపు నేటిముగింపు | |
| టి. టి. న్యూయార్కు లండనుమీద | 4.03¾ 4.03¾ |

## బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 23:

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముఖ్యమైన పత్తిరకాలకు ధర లీ క్రిందినిదముగా ఉన్నవి:—

| | | రూ. అ. పై |
|---|---|---|
| బ్రోచ్ | (ఏప్రిల్-మే 1942) | 174-0-0 |
| ,, | జూలై-ఆగస్టు | 180-8-0 |
| ఫ్రమ్ | (మే-1942) | 155-4-0 |
| ,, | (జూలై) | 163-8-0 |
| బెంగాల్ | (మే-1942) | 144-0-0 |
| ,, | ,, జూలై | 144-8-0 |
| బ్రోచ్ | ఏప్రిల్-మే అత్యధికధర | 175-0-0 |
| ,, | జూలై-ఆగస్టు ,, | 180-8-0 |
| ,, | అత్యల్పధర ఏప్రిల్-మే | 171-12-0 |
| ,, | ,, జూలై-ఆగస్టు | 178-4-0 |


## హాయిగొల్పు స్నానములకు

గోద్రెజ్ "చావి" బ్రాండు — గోద్రెజ్ చాందల్ వనస్పతిసంబంధమైన టాయిలెట్ సబ్బు

గోద్రెజ్ చాందల్ సబ్బులోని నేదదీర్పు, వనస్పతి మూనెయొక్క సుగుణము సూర్యరశ్మికిని కండిన చర్మశరీరములను పోషించి, తిరిగి జీవము పోసి, మీచర్మమును ఆహ్లాదకరముగాను, సువాసనగాను నుంచును.

గ్యారంటీగా 100% శుభ్రమైనది. జంతువుల క్రొవ్వు లేదు.

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్.
కోయంబత్తూరు (3, థామస్ వీధి.)

## పదివేలరూపాయిల గడియారాలు ఉచితం!

ప్రఖ్యాతికెక్కిన, మాస్టర్ "డాహర్ హుస్సేన్" అను అసలైన రిజిస్టర్డు మంగును ఉపయోగించుటవలన యెక్కడి వెంట్రుకలైన సరే బాధ అనే మాట లేకుండా వూడిపోతాయి, మళ్లీ బ్రతికి యున్నంతకాలం ఆ ప్రదేశములో వెంట్రుకలు మొలవవు ఆ ప్రదేశము పట్టులాను, మెత్తగా, నున్నగా ఆవుతుంది.

ఒక సీసా వెల రు. 1-15-0 మాత్రమే. మూడు సీసాల తక్కువ వెల రు. 5/- ఈ మంచిని దేశమంతటను ప్రచారము చేయుటకుగాను ప్రతి సీసాతో ఒక మ్యూట్ రిస్టువాచి ఒక తులం పారిస్ న్యూ గోల్డు ఉచితముగా పంపబడును.

నోటు:—పంపిన వస్తువునందు గుణము లేకపోతే ఖరీదు వాపసు చేయబడుతుంది. మూడు సీసాలు కొనువారికి తపాలుచార్జీ ఉచితం. మూడు మ్యూట్ చేతిగడియారములు, మూడు తులాల పారిస్ గోల్డు కూడ ఉచితముగా పంపబడును. 7 (2-94)

HIMALAYA AUSHDALYA (A. P. M.) Dinanagar (Punjab).

## గాలియాత

శ్రీ రాధాకృష్ణప్రభృతులు పొగడిన గ్రంథరాజము. వెల 1 రూపాయి. పో. 4 అ. శేషభట్టర్ వీరరాఘవాచార్యులు, ఇలింద్రవారి వీధి, బంగోలు.

## మదరాసు రేడియో

### సోమవారం మే 25

కార్యక్రమ వివరములు

వార్తలు

ఆరవంలో వార్తలు. ఉదయం 7-20 గం మధ్యాహ్నం 2-0 గం. సాయంకాలము 6-35 గం. తెలుగులో వార్తలు. ఉదయం 7.30 గం. మధ్యాహ్నము 2 5 గం. సాయంకాలము 6-25 గం. ఇంగ్లీషులో వార్తలు ఉదయం 8-0 గం. మధ్యాహ్నం 1-30 గం. సాయంకాలం 6-0 గం. రాత్రి 9 20 గం వాణిజ్యవార్తలు. సాయంకాలము 6-20 గం. స్థానికవార్తలు. 9-15 గం. బి. బి. సి. ప్రసారం. రాత్రి 9-30 గం. మొదలు 10-0 గం. వరకు. సాయంకాలము 5-45 గం. మళయాళంలో వార్తలు. 5-52 గం. కన్నడంలో వార్తలు.

సంగీతం

శ్రీ సి. వి. రామచంద్రన్ గారి (గాత్రం) ఉదయం 8-10 గం. మధ్యాహ్నం 1-35 గం. శ్రీ జి. యస్. దండపాణిగారి వీణావాద్యం మధ్యాహ్నం 1.0 గం. ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టుల పిల్లనగ్రోవి వాద్యం. మధ్యాహ్నం 2-10 గం. ప్రయాగ నరసింహశాస్త్రిగారు అష్టపదులగానము. సాయంకాలం 4.0 గం. డి. కె. జయరామముగారి (గాత్రం) సాయంకాలం 5-0 గం. జంత్రపమ్మేళనము. సాయంకాలం 5-45 గం. విజయగారి (గాత్రం) 6-45 గం. రాత్రి 10-0 గం.

గ్రామఫోను రికార్డులు

ఉదయం 7-0 గం. 7-40 గం. మధ్యాహ్నం 2 40 గం, 6-15 గం. ఇంగ్లీషు సంగీతం. సాయంకాలం 4 30 గం.

ప్రసంగాలు

కాంటరు అటాక్. 6-10 గం. ఇటీవల ప్రకటింపబడిన ఇంగ్లీషు పుస్తకముల విమర్శ రాత్రి 9-0 గం. తారాకలతిలు అనే అరవనవలపై ప్రసంగం. సాయంకాలము 7-30 గం. గ్రామస్థులకు ప్రోగ్రాం. 6-35.

కొలంబో రబ్బరు

కొలంబో, మే 23:—

నేడు రబ్బరువెల చూప 71 సెంట్లు.

క్రేప్ 72¼ ,,

నిన్నటిముగింపువెలలు అనే.

సీంహళపు పంటలు

కొబ్బెర ధర 59/00

కొబ్బెరమూసె (తెల్లది హంప్రిడ్ బెయిటు 1-కి) రూ. 21.00 (రూసెమాత్రం)(ఆ. ప్రె.)

Rs. 5000 REWARD




దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేయుము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, శాస్త్రీయం సెంటెడ్ క్రీము రు. 3 కిపా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

FREE!! Gold Talisman (Govt. Registered) given by a sage in the palace of a Maharaja. Infallibly cures any disease and fulfils all desires. SHAKTI BHANDAR (Estd. 1928) P. O. Auliabad (Sylhet) Assam.


## ఎవ్వరు వైర్లెసుయంత్రాల నుంచుకొనరాదు

### ప్రభుత్వమువారి ఉత్తరువు

న్యూఢిల్లీ, మే 22:—

పోస్టు టెలిగ్రాఫుశాఖ డైరెక్టరు అనుమతిపొందిగాని యెవ్వరు తంతిలేకుండ వార్తలు గ్రహించు యంత్రము కలిగియుండరాదు. మోటారుబండ్లలో నీయంత్రమును వార్తలుగ్రహించునట్లుగా నమర్చియుంచకపోయినను ఉపయోగమునకు వీలైన స్థితిలోగాని, వంటనే ఉపయోగమునకు పనికివచ్చు స్థితిలోగాని యుంచుకున్నచో, బండిలో నమర్చుకున్నట్లే తలతుదు అని నేను ప్రభుత్వమువారొక ఉత్తరువు గావించుచున్నారు. ఇది 1942 సం॥ జూలై 1 తేదీన అమలులోనికి వచ్చును.

## సెంట్రల్ స్టేషన్ ఉద్యోగి

మద్రాసు, మే 24:—

37 ఏండు స్వాములో ఉండి సెంట్రల్ స్టేషను సూపరింటెండెంటుగ విరమించిన ఆర్. పద్మయ్య. సౌరస్థానే ఇ. బాలసుబ్రహ్మణ్య అయ్యరుగారు నియమింపబడిరి. ఈ ఉద్యోగమునకు ప్రథమ భారతీయుడీతడే.

## 120 మంది చైనావాళ్లు

మద్రాసు, మే 23:—

ఇవాళ కొలంబోనుండి 120 మంది చైనావాళ్లు మద్రాసు వచ్చారు.

# తమాషా—ఖులాసా!

❋ భావసంచారి ❋

కులభేదాలనేవి మనదేశంలో చాలా అనర్థకంగా ఉంటున్నాయని వాదించేవాళ్లు చాలామంది మనదేశంలోనే ఉన్నారు. మా చిత్రవాదలో నేనుకూడా యీవిధంగా వాదించేవాళ్లలో ఒకణ్ని. ఒకొక్కప్పుడు నాలోనేను తర్కించుకుంటూ ఉండేవాడిని. "కులభేదాలు లేకపోతే, బ్రాహ్మణులూ బ్రాహ్మణేతరులూ అనే భేదంలేకపోయినట్లయితే, మనరాజధానిలో జస్టిసుపార్టీ అనేది ఏర్పడేదికాదుగదా! అందరూ కాంగ్రెసుపార్టీలోనే చేరియుండేవారు గదా! అందరూ కాంగ్రెసుపార్టీలో చేరినట్లయితే, మనకు స్వరాజ్యం ఇదివరకే వచ్చియుండేదిగదా! ఈ కులభేదాలమూలంగానే దేశంలో యిన్ని విభేదాలూ, వైషమ్యాలూ ఏర్పడి, ఐకమత్యం లేకుండా, క్షమనము ఆత్మరక్షణసామర్థ్యం లేకుండా, అధోగతిలో పడి ఉన్నాము గదా!" అని నాలో నేను దేశాభ్యుదయధ్యానంచేస్తూ, లోకకల్యాణమును గూర్చి, ముఖ్యంగా మన భారతమాత కల్యాణం గూర్చి, ఆంధ్రమాత శోభనమునుగూర్చి తలపోయుచూ, అనేకరాత్రులు, రాజకీయవిరహతాపం పడుతూ, "సలిపిరి దీర్ఘవాసరనిశల్" అన్నట్లుగా కొన్నిరాత్రులు గడిపాను. ఎన్నిరాత్రులు గడిపినా, ఎంత ఆలోచించినా, ఎంత తత్వవిచారణ చేసినా, కర్తవ్యమేమిటో నాకు బోధపడలేదు. పోనీ, కులభేదాలు యావత్తూ కూకటివేళ్లతో పెకలించి వేస్తామనుకోండి. దేశంలో ఉన్న మతభేదాలు యెవడు తీసివేయగలడు? పోనీ, మతభేదాలనేవికూడా పోయి, ఆస్తికమతం అనేది ఒక్కటే ఏర్పడుతుంది అనుకోండి. దేశంలో ఉన్న జాతిభేదాలు ఎవడు తీసివేయగలడు? కేవలం నల్లవాళ్లు కొందరున్నారు. నల్లవాళ్లకూ తెల్లవాళ్లకూ పుట్టినవాళ్లు కొందరున్నారు. జపానువాళ్లు చైనావాళ్లు వగైరా పచ్చజాతివాళ్లు. యూరోపియనులందరూ తెల్లజాతివాళ్లు. మనభారతీయులందరినీ నల్లవాళ్లంటారు. నలుపు తెలుపు కలిస్తే వచ్చిన కలగలుపుజాతి స్పష్టంగా తెలుస్తూనే ఉంటుంది. నల్లవాళ్లకు నల్లవాళ్లమీదా అభిమానం ఉంటుంది. తెల్లవాళ్లమీదా అభిమానం ఉంటుంది. నువ్వులూ బియ్యంకలిసినట్లుగా తిలతండులన్యాయంగా అమిశ్రజాతి ఎటు వీలైతే అటు ఆశ్రయించుకొని ఉండగలదు. పసుపు, సున్నం కలిసి ఎర్రనిపారణి యైనట్లుగా, పచ్చజాతి, తెల్లజాతి సాంకర్యంవల్ల మాత్రం ఎర్రజాతి కలిగితే కలుగవచ్చు. అది కేవలం రక్తవర్ణంగా తయారవుతుందని నాఊహ. ఆ రెండుజాతుల సంఘర్షణ మాత్రం ప్రస్తుతం రక్తమయంగానే ఉంది. ఈ జాతివిభేదం కూడా ఎట్లాగైనా సమన్వయించుకోవచ్చునని అనుకున్నప్పటికీ, స్త్రీజాతి పురుషజాతి అనే విభేదం ఇంకా వేరుపురుగులాగున ఇంకాకటి ప్రత్యక్షమవుతూనే ఉంది. "మేము పైకిరావడం పురుషులకు ఇష్టం లేదు గనుక, ప్రత్యేకంగా మేము వేరే ఆడమళియాళ రాజ్యంలాగున, ప్రత్యేకంగా ఒక భామినీ రాజ్యం యీ దేశంలో విడిగా ఏర్పాటుచేసుకుంటాము. మహమ్మదీయులకు పాకిస్థాన్ ఉండవచ్చునని గ్రాంటుచేస్తే, మాకు మహిళాస్థాన్ కూడా గ్రాంటు చేసితీరాలి. పాకిస్థాన్ ఉండగూడదని వాదించినా, ద్రావిడిస్థాన్ ఉండగూడదని వాదించినా, మహిళాస్థాన్ ఉండగూడదని వాదించడానికి సృష్టికర్తయైన బ్రహ్మకు కూడా సాధ్యంకాదు." అని భామినీలోకమంతా బ్రహ్మాండమైన తిరుగుబాటుసాగిస్తే, అప్పుడు యీ జాతిభేదంకూడా లేకుండా ఎట్లా సమన్వయించి అయిక్యమత్యం, ఏకీభావం కల్పించగలం? ఇదంతా, ఆలోచించగా, ఆలోచించగా, నాకు ఒక్కటే సారాంశం తేలింది. జాతిభేదాలు అనేవి ఉండకమానవు.

అమాటకువస్తే కులభేదాలు కట్టుదిట్టంగా ఉన్నకాలంలోనే మనరాజులు మనలను పరిపాలించారు. రామరాజ్యంలోనే నిజమైన స్వరాజ్యం అనుభవించాము. కాని ఒకటి! అగ్రవర్ణమనిన్నీ, ఇంకొకటి, అధమవర్ణమనిన్నీ నిర్ణయించడం తప్పపద్ధతికాదా? అనేసందేహం ఇంకా నన్నుపీడిస్తూనేఉంది. ఒకడిని ఇంకొకడు ఆశ్రయించుకొని, ఒకడికి ఇంకొకడు లోఒడి జీవిస్తూ ఉండవలెనని శాస్త్రాలు శాసించడం అక్రమంకాదా? అని మా ప్రకాశరావుకు మొన్నరాత్రి భోజనానంతరం పండువెన్నెలలో పరున్నప్పుడు ఈ క్షుద్రసమస్యలతో నిద్రపట్టక ప్రశ్నించాను.

"నీది కేవలం చూపుదోషం ప్రభ్రమరా" అన్నాడు ప్రకాశరావు. "ఎక్కువ అనేదీ, తక్కువ అనేదీ, అర్థంలేని మాటలు. ఈరోజున నీతో నాకు పని ఉంది. రేపు నాతో నీకు అవసరంకలుగుతుంది.

సూర్యుడెక్కువా, చంద్రుడెక్కువా? సూర్యుని కాంతివల్లనే చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. అనాడు నిజానికు చంద్రునకుస్వయం ప్రకాశంలేదు. సూర్యుణ్ణి ఆశ్రయించుకొని తిరిగేది భూమి. ఆ భూమిని ఆశ్రయించుకొని తిరిగేది చంద్రుడు. కాబట్టి సూర్యుడు అగ్రగణ్యుడు. గ్రహాలు రెండో శ్రేణిలోనివి. చంద్రుడు ఉపగ్రహం గనుక మూడో శ్రేణిలోనివాడు. ఈ విధంగా వాదించి, సూర్యునికంటె చంద్రుడు అధమాధముడని నిర్ధారణచేస్తావా? సూర్యవంశపు రాజులకంటె చంద్రవంశపురాజులు తక్కువని నిర్ధారణచేస్తావా?

ఇప్పుడు దేశాన్ని రక్షించడానికి మన భారతజాతి యావత్తూ క్షత్రియజాతిగా తయారు కావలెనంటావు. దేశంలో అందరూ క్షత్రియులై ఎల్లకాలం రోమపౌరుషములతో మీసాలు గువ్వుతూ, కత్తులు తిప్పుతూ ఉంటే ఇంకా రాజ్యాలు జయించాలనే ఆశతో ఎప్పుడూ యుద్ధావేశంతో మనజాతి తయారైతే, ఎప్పుడూ యుద్ధాలలోను రక్తప్రవాహాలలోను మునిగి తేలుతూ ఉంటాము. "బాబూ యీ క్షత్రియతేజం, యీ సమరావేశం యింతటితో అస్తమిస్తేనేగాని లోకం బాగుపడేటట్టుగా లేదు గనుక ఇక దేశంలో సైనికశిక్షణ నిలిపివేయమంటావా? క్షత్రియజాతి లోకానికి అనర్థకమని వాదిస్తావా? లోకం శాంతంగా ఉండడంకో సత్త్వగుణం సాత్వికతత్వమే వృద్ధికావాలి గనుక "శాంతరసమొలుక బ్రహ్మతేజమే" సర్వత్రా వ్యాపించవలెనంటావా? కాబట్టి, యీ ప్రవృత్తి భేదాలు పోయేవి కావు. అంతటా ఒక్కటే ప్రవృత్తి ఉండాలని శాసించడం కేవలం అజ్ఞానం, అనౌచిత్యం, అధర్మం, అనర్థకం. అయితే ఒకడు ఎక్కువ, ఇంకొకడు తక్కువ అనే భావం మాత్రం పోవాలి.

శుచిగా శుద్ధంగా గృహ యారు చేసిన స్పెన్సరు కంపెనీ సోడాన్నీళ్లు త్రాగితే, బట్టలు తెచ్చియిచ్చిన యాత్రాన బ్రాహ్మణుడు భ్రష్టుడవుతాడను కోవడం శుద్ధ అజ్ఞానం. మా తోటలో పనిచేసే గొల్ల చంద్రయ్య చక్కని పెరుగూ అన్నం ప్రతిరోజూ కుండలో పెట్టుకొని తెచ్చుకొని మామిడిచెట్టుకు ఉట్టికట్టి అందులో దాచుకుంటాడు. ఉదయం పదిగంటల వరకూ తోటపని చేసి చక్కగా బావిదగ్గర స్నానంచేసి ఆ పెరుగు అన్నం అప్పుడు ఆ చెట్టుక్రింద ఆరగిస్తూ ఉంటాడు. సూరయ్యగారు ఎవరింటికి భోజనానికి పిలిస్తే వాళ్లయింటికి వెడ్తాడుగాని, పిలవనిపేరంటంగా పరాళ్లయింటికి వెళ్లేవాడుకాడు. నిమ్నకులమైన బ్రాహ్మడు. ఏవేళకు ఏదిలభిస్తే అది ఆరగించి ఏదో "కృష్ణారామా" అనుకుంటూ కాలక్షేపం చేస్తాడు. ఇతరుగా ఒకరినివెళ్లి యాచించి పీడించడం ఆయన తత్వంలో లేదు. ఆకలివేళకు ఎవరూ పిలవకపోతే, మాతోటలోకివచ్చి చెట్లనుపండిన మామిడిపళ్లుగాని, అరటిపళ్లుగాని, సపోటాకాయలుగాని, నారింజపళ్లుగాని ఏవో ఆయనకు తోచినవి ఆయన తిని, తూర్పుబాధ తీరిన తర్వాత భగవధ్యానం చేసుకుంటూ ఆ చెట్టుకిందనే కూర్చుంటాడు. ఆ బ్రాహ్మడు "బ్రహ్మాండమాకారమై" అన్నట్లుగా స్థూశరీరుడు. అందులో ఎండకాలం. మొన్న సరిగ్గా ఉదయం తొమ్మిదిగంటలప్పుడు తోటలో కూర్చుండి శేకలవేస్తున్నాడు. ఆ సూరయ్యగారిమీదా మా చంద్రయ్య కేకలువేస్తున్నాడు. ఆయన ఏవో కాయలు కోస్తున్నాడు కాబోలు, ఆకలితోఉన్న ఆ బ్రాహ్మడిమీద పీడు కేకలు వేస్తున్నాడని నేను అనుకొన్నాను. అసలు జరిగినసంగతి అదికాదు. ఆ బ్రాహ్మణుడు ఆకలికి ఆగలేక, అగ్రంగల మంచి అరటిఆకు ఒకటితోటలోదిక్కోసి ఆ మామిడిచెట్టుక్రింద వేసికొని, చంద్రయ్య ఉట్టిమీద ఉన్న పెరుగుఅన్నం వడ్డించుకొని, పరిపేచనచేసి ఆరగిస్తున్నాడు. పైన ఉన్న ఉత్తరీయంమాత్రం ఎవరూ చూడకుండా తేరగా కట్టుకొని, వనభోజనం చేస్తున్నాడు. ఇంతలో చంద్రయ్యకు అనుమానం కలిగి అటవైపు చూచాడు. ఇంకేముంది? తన పెరుగు అన్నం తిరిగి చూడకుండా ఆ బ్రాహ్మడు ఆరగిస్తున్నాడు. "ఎవరయ్యా! అక్కడ? యెవడినడిగి వచ్చావయ్యా ఈ చెట్టుకిందికి?" అని చంద్రయ్య పెద్దకేకవేసాడు. "ఒరే వెధవా! బ్రాహ్మడు భోంచేస్తూ ఉంటే అట్లా తొంగిచూస్తావురా! బుద్ధిలేదురా నీకు?" అని అయన కేకలు వేస్తున్నాడు. ఇతలో నేను లేచి వెళ్లాను. ఏమిటిరా అల్లరి? అని చంద్రయ్య నడిగాను. "ఏమిలేదు బాబూ నా పెరుగుఅన్నం సూరయ్యగారు తినేస్తున్నాడు బాబూ" అన్నాడు. "ఏంజేస్తాంలే? పరిపేచనపట్టి విస్తరిదగ్గర కూర్చున్నవాణ్ని లేవగొట్టకూడదురా. అదిమహాపాపం, కాశీలో మా గొల్లవాళ్ల ప్రసాదం బ్రాహ్మలు తింటే తప్పులేదురా. మనతోట కూడా అటువంటి పవిత్రక్షేత్రమే అనుకో. మీ గొల్లవాళ్లు తెచ్చిన పెరుగు మేము తాగితే తప్పులేదు. అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఆకలిచేత తిరుగుతున్నవాడిని తిట్టకూడదురా! ఛీ ఛీ! కావలిస్తే యీ పూటకు మాయింట్లో అన్నం నీవు తిను!" అని చెప్పి నేను చంద్రయ్యను సమాధాన పరిచాను.

కాని, నాకు కలిగిన సందేహం ఏమిటంటే, చంద్రయ్య తెచ్చిన దధ్యోదనం సూరయ్య తినేటప్పుడు ఆ తెరమరుగు ఎందుకు? అతడుచూస్తే ఇతనికి దోషం వస్తుందా? అక్కడేఉంది అజ్ఞానం. వాడు తక్కువ అనిన్నీ, వీడు ఎక్కువఅనిన్నీ భావించడమే అజ్ఞానం. అదిపోతే, అంతా సామ్యవాదమే. ఆ తెరమరుగు పోతే, విభేదాలూ, విద్వేషాలూ ఉండవు" అని ప్రకాశరావు చెప్పి విరమిస్తూ ఉండగానే, నేనుకూడా నిశ్చింతగా నిస్సందేహంగా నిద్రవచ్చి విశ్రమించాను.




## వసంతాగమనం

'గిరికుమార్'

వచ్చినావా వసంతకా! వత్సరమున
కొక్కమారు వచ్చుట కెంత కష్టమయ్య!
ఎప్పుడెప్పుడేతెంతు వం చెదురుదార్లు
చూచిచూచి కన్నులు కాయ గాచిపోయె.

ఎన్నియొ కన్నెపూవు లరవిచ్చిన బాష్పమధుస్రవంతులా
కన్నులతో త్వదీయ త్రిజగత్ప్రియదాకృతిగాంచి, నీదు భా
వోన్నతతన్ గ్రహించి ప్రభువా! ఇటురా! అనుచున్ ప్రవాళప్ర
చ్ఛన్నకరమ్ములన్ పరవశమ్మున నిన్ పిలచున్ వసంతకా!

ఏనగగహ్వరాన జనియించెనో యీసెలయేరు ముద్ముర
ధ్వానములం దెలస్వనములై శృతిగల్ప నటింపుచున్ త్వదా
యానప్రఫుల్ల సూనమయమానస పాత్రికలోని పావన
మైన జలాల నీకొసగుపాద్యము నర్ఘ్యము నోవసంతకా!

మావిచిగుళ్లచే పదును వారినతీయని కోయిలాంగనా
రావము లేవియో కలకలమ్ము వందిజనప్రవృత్తసం
భావితవృత్తి నీకు కయివారము లిచ్చునుగా వసంతకా!
ఈ వరుదెంతువన్న సుఖయింపని జీవియె లేదు; మల్లికా.

కోరక ముల్లసించె; తమ కోరిక లెప్పుడుతీరు, నెప్పుడే
తేరు వసంతు, డెప్పు డనివారిలి కేళి రమింతుమం చువి
ల్లూరుచు మల్లికామధుకరుల్ సుఖయింపదలంచి వేచి యు
న్నారిక తాళలేరు దయదాల్చుము వారలపై వసంతకా!

నీదరహాసచంద్రికల నిర్మలతేజము లావరింప నీ
మేదినియెల్ల నొక్కపరివెక్కున నవ్వినయట్టులుండు, నీ
పాదపలోక మెల్ల కుసుమాంజలి బూని వసంత! నీకు పూ
జాదికసత్క్రియల్ జరిపినట్టులు దోచు యథోచితమ్ముగన్.

## పరిచ్యుతుడు

శ్రీ క్రొవ్విడి రామం బి. ఏ.

"ఇంకా పూలమాల రాలేదూ?" అన్నాడు కార్యదర్శి. ప్రేక్షకులందర్నీ యథార్థమైన స్థానాల్లో కూర్చోబెడుతున్నాడు కొందరు ఆహ్వానసంఘసభ్యులు. కార్లలోనుంచి దిగినవారందర్నీ యెదురొచ్చి తీసుకొస్తున్నారు మరికొందరు. ఆసభకు పలుకుబడీ, గౌరవమూగల పెద్దలూ, విద్యాధికులూ వచ్చేరు. కొంచెంసేపు అయినతరువాత, పామపారవంటి పైటచరగులతో తాచుపామువంటి పల్లని పొడుగాటి జడలను కప్పుకుని, అంజలి ఘటించి, యిద్దరుకన్యలు శ్రవణపేయంగా మధురమైన ప్రార్థనగీతాన్ని ఆలపించేరు. సభఅంతా నిశ్శబ్దంగా వుంది. అధ్యక్షుని ప్రారంభోపన్యాసం త్వరలోనే ముగిసింది. ఉపన్యాసకుడు గొంతుక సరిచేసుకుంటూ లేచి నిలబడ్డాడు. ప్రేక్షకులంతా వారి దృష్టిని అతనివైపు ఒకేసారి కేంద్రీకరించేరు. గొబ్బరికాయనీళ్లలాగే మధురంగాను హాయిగాను వున్న అతని ప్రసంగం వారందర్నీ ఆకర్షించింది. అతను తన ఉపన్యాసాన్ని యీవిధంగా ప్రారంభించేడు.

"కొప్పు కొసమందు సెలవంక కొత్తవెలుగు దివ్యతలె నాకు నీశ్వర దిక్కుజూప నీటవాలుగనున్న యీ బాట మీద గతక తప్పించి నడిపింతు బతుకుబండి."

"ఈనాటి ప్రస్తావనలో నేను తమకు ఒక కవి జీవితాన్నిగురించి మనవిచేస్తాను. సామాన్యంగా కవి అల్లే కథలూ, కావ్యాలూ, చాలా చమత్కారంగాను, ఆకర్షణీయంగాను వుంటాయి. కాని కట్టుకథకంటే కూడా అద్భుతంగా వుంటుంది యితని జీవితచరిత్రం. కత్తిపోటుతోనూ, కలంపోటుతోనూ, కూడా సంఘంలో యీ కవి అనన్య సామాన్యమైన సంచలనాన్ని కలుగజేసేడు. ఇతని పేరు "బైరన్." అసలు యీ కవి ఆకృతే విపరీతంగా వుండేది. పుట్టుకదగ్గరనుంచీ యితనికి ఒకకాలు సొట్ట. గాని ముఖంమాత్రం చాలా తేజోవంతంగాను, ఆకర్షణీయంగాను వుండేది. మనువలమాట అటుంచి, అతని అందానికి మెగవాళ్లే అబ్బురపడేవారు. పదోయేడు ప్రారంభమైన దగ్గరనుంచీ యీ కవి యేవోపిచ్చి, పిచ్చిరాతలు రాసేవాడు. అవి శాస్త్రసమ్మతంగా లేవని, ఆంగ్ల పండితులు కం "ఎడిన్ బరో రివ్యూ" ద్వారా యితనికి మంగళాష్టకాల్ని పంపేరు. కాని కాలచక్రం కొంతసేపు పరిభ్రమించిన తరువాత ఆపండితప్రకాండులే వారిఅభిప్రాయాల్ని మార్చుకోవలసివచ్చింది. ఎందుచేతనంటే బిరోపాఖండంలో కవిత్వకళకు మొదటిస్థానం పేక్స్పియరుకి, రెండోస్థానం బైరనుకుయిస్తారు. హృదయాన్ని ఉద్భూతులుగాంచే కవిత్వం చెప్పడం యితనికి సహజంగా పట్టుబడింది. "బ్రాండీన్" అనే సాహిత్యచరిత్రకారుడు బైరన్ కాలపు సాహిత్యి చరిత్రరాస్తూ బైరన్ కవిత్వాన్ని చర్చించడానికే ఆ గ్రంథంలో చాలాభాగాన్ని వినియోగించేడు.

కాని మొన్న మొన్నటివరకు ఆంగ్లదేశంలోనట్టుకు 'బైరన్' కవిత్వంమీద బ్రహ్మాండమైన ఆంక్షవుండేది. ఈకవియొక్క జీవితకాలంలోకూడా ఆనాటిపెద్దలతో యితనికి చాలా అభిప్రాయభేదాలు సంఘర్షణలు, కలిగేయి. ఇతనుచాలా దురహంకార పూరితుడనిన్నీ కామినీలోలుడనిన్నీ, యితన్ని సంఘం వెలివేసింది. ఏ వ్యక్తికూడా పూర్తిగా మంచివాడుగాని పూర్తిగా చెడ్డవాడుగాని అయివుండడు. ఎంతపెద్ద దీపానికైనా, కింద నల్లని క్రీనీడ వుండకతప్పదు. మనిషిలోవుండే మంచిని మాత్రమే గ్రహించి, మెచ్చుకుంటారువిజ్ఞులు. భ్రష్టుడైన వ్యక్తియొక్క దురవస్థకు పరితపించి, వాడు పరిచ్యుతుడు కావడంచేతనే కను ఆదరణకు మరింతయెక్కువ పాత్రుడు కావలిసివున్నదని, దీనులైన పరిచ్యుతులను కూడా అమితంగా ప్రేమించి ఆదరిస్తారు మహాత్ములు. 'బైరన్' కవిలో కొన్ని అవగుణాలు వున్నప్పటికీ, అతని జీవితానికే మెరుగుపెట్టే మహత్తరమైన సుగుణాలుకూడా అతనిలో వున్నాయి. కనుకనే, అతని జీవితగాథను ఉదేదు కూడా మనంఅంతా స్మరిస్తున్నాము.

సహజంగా యీకవిది చాలా సరళమైన హృదయం. "షెరిడన్" అనే ప్రసిద్ధ నాటకకర్తయిత 'బైరన్' సమకాలికుడు. అతనికి లేదు అప్పుతో చనిపోయేడు. మిగిలిన వారంతా ముసలికన్నీళ్లతో యీ నాటకకర్త నిర్యాణానికి సానుభూతిని తెలిపేరు. కాని 'బైరన్' మాత్రం తనవద్దవున్న డబ్బుతో అటుణ పరిష్కారంచేసేడు. ఈకవికి ప్రభువులసభ(House of Lords)లో సీటువుంది. ఆ సందర్భంగా తాను ఒకనాటిసభకువెళ్లగా అక్కడ కార్మికులకు సంబంధించిన ఒక బిల్లు మీద చర్చజరుగుతున్నాది. ఆసమస్యనుగురించి బైరన్ ప్రభువు ఆనర్గళంగా ఉపన్యసించేడు. ఆసమయంలో యితను కార్మికపక్షాన్ని వాదించే సరికల్లా, నాటి సుప్రసిద్ధ వక్తలుకూడా యితని ధోరణికి అబ్బురపడ్డారు. జంతువులనుకూడా యితనియందు అభిమానంతో చూసేవాడనివాడుక. అయితే ఆదురహంకారానికి కారణం యితను ఆత్మీయులే అని చెప్పాలి. ఆత్మీయులు, స్నేహితులూకూడా యిన్ని తిరస్కరించేరు. ఆనాటిసంఘమే యితన్ని విసిరిగొట్టింది. ఇతను ఆసంఘాన్ని తృణీకరించడని బైరన్ మీద దుష్ప్రచారాలు వేసేరు. ఆనాటి పెద్దలు, కన్నతల్లికూడా చిన్నతనంలో 'బైరన్'ని "సాట్టకాకా" అని సాదించి యీసడించేది. ఆపలుకులు యీ కవిహృదయములో శూలంపోట్లలాగ గుచ్చుకునేవి.

"బైరన్"కి కవిత్వం సహజంగా అలవడింది. అంటే యేదైనా, హృదయావేశాన్ని భావికాసాన్ని కలిగించేసంఘటన చూసినప్పుడు దాన్ని కావ్యంద్వారా యితనివెలువర్చించకుండా వుండలేకపోయేవాడు. యితనిభావాల్లో, శైలిలో, యీకవియొక్క వ్యక్తిత్వం (Personality) మనకు స్ఫుటంగా వ్యక్తమవుతుంది. బైరను అతనిస్నేహితుడైన "హోబ్‌హౌసు" సుచారార్థం గ్రీసుదేశానికి వెళ్లేడు. ఆ ప్రదేశంలో అడుగుపెట్టేసరికల్లా, పూర్వపు స్వార్థకవీరుల యుద్ధకౌశలం, నాటి వైజ్ఞానికసంపత్తీ మొదలైనవన్నీ బైరనుకు జ్ఞాపకంవచ్చేయి. వెంటనే అతనిలో వుండే కవితాశక్తి ప్రజ్వలించింది. ఉత్తేజకరమైన పద్యాలు వ్రాసేడు. ఇవి చదవగానే ఆంగ్లేయులకుకూడా యితనిమీద ఆదరణ హెచ్చింది. అకస్మాత్తుగా యితన్ని యెక్కువ గౌరవంతో చూడడం ప్రారంభించేరు ఆనాటి ఆంగ్లేయులు. అందుచేతనే బైరన్కవి ఆకస్మాత్తుగా ఒక్కరోజులోనే ప్రఖ్యాతి పురుషుడైనా ఉన్న సంగతి, సామెతగా కూడా నేటికీ కొందరు చెప్పుకుంటారు.

ప్రేమ విషయంలో కూడా యితని కి అపూర్వమైన పరిస్థితులు యేర్పడ్డాయి. గుండురాయికంటే దిట్టమైన గుండెగల వనితి అయినప్పటికీ, ఎంతా మోహభానుని కిరణాతరుణమకు ఆకామినీహృదయం మంచుముక్కలాగే కరిగి, నీటికన్న పల్చగాద్రవించి స్రవించేది. పలచి వచ్చిన కొంతసేపుచూసి యితని కావన లేకపోయేవాడు. అందుచేత ప్రపంచరసాస్వాదనాన్నే యితను తపస్సుగా పరిగణించేడు. అయితే యీ చర్యవల్ల అతని జీవితసాగరంలో ప్రచండమైన తుఫాను చెలరేగింది. సౌఖ్యాన్వేషణకోసం భ్రమించి యీ కళోపాసకుని జీవితంలో సౌఖ్యమే మృగ్యమై పోయింది.

ఈ కవి తాను ప్రేమించిన కన్యనే పెండ్లి చేసుకున్నప్పటికీ, వివాహం జరిగినతరువాత సంవత్సరమైనా పూర్తికాకుండానే భార్యాభర్తలకు తీవ్రమైన అభిప్రాయభేదాలు కలిగేయి. ఆమె అతన్ని నిడిచిపెట్టింది, మరికొందరు వనితలు కూడా అతనిని అభిలషించేరు, వారిలో వారికి భేదంపరాని యీర్ష్యజనించింది. వారంతా యీ కవిమీదే కసితీర్చుకునేవారు. ఇతని సౌందర్యమే కాదు యితనిలో వున్న ఆకర్షణశక్తి యితని పాలిట పెనుభూతమైంది. 'బైరన్' తాలూకు విపరీతచర్యలకు ఫలితంగా యితనిగురించి యెన్నో నీలివార్తలు బయలుదేరేయి. కల్పనా కథలకు మేరలేకపోయేది. ఏ పత్రికలోచూసినా

(౭ వ పేజీ చూడుడు)

# ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

మేనెల 25-వ తేదీ మొదలు 31-వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు.]

### ధరలు

పట్టు, ఉన్ని ప్రత్తి, (బ్రోచి)

ఈవారంలో ప్రత్తిధర ముఖ్యంగా 29 దిదాకా ప్రోత్సాహకరంగా యుండే సూచనలున్నవి. వర్తకులు పట్టుదలతో క్రయవిక్రయములు సాగించకలుగుతారు. ముగింపుధరలు చాలావరకు నిలుకడగాను, మధ్యధరలు హెచ్చుగాను యుండును.

### బంగారు

30 వరకు చలామణి మందముగా యుండును. కొనుటకు అనుకూలము.

### వెండి

చలామణి కొద్దివారలతో నిలచియుండును.

### వాటాలు

క్రిందటివారమునన్న చలామణి ప్రోత్సాహకరముగ యుండును.

### ధాన్యములు - ఆహారవస్తువులు

ముఖ్యమగు పొట్లుధాన్యములు 26 నుండి ధర ప్రోత్సాహకరముగ నుండును. మధుర ఆహారములు, (చక్కెర మొ॥) హెచ్చుధరలతో నిలచియుండును. మసాలావస్తువులు కొంత గిరాకి అగును. కందులు, మిర్చి నిలచియుండును.

### వర్షము

దక్షిణతీర జిల్లాలయందు తొలకరి కలుగును.

## లగ్నఫలములు

### మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము)

మీ ఆదాయం అంతంత మాత్రంగా యున్నా మీ వెచ్చింపుకు మాత్రం మితముండదు. లేనికర్చులు మీదపడడంవల్ల మనసుకు తొందరకూడా ఏర్పడుతుంటుంది.

ఈ వారంలో మీ మేలు కోరేమిత్రులను కలుసుకో కలుగుతారు. అన్నిరంగాల్లో ఉత్సాహం ప్రకటిస్తారు. క్రొత్తవారితో వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. అనవసర జబాబుదారీ మీదపడడానికి అవకాశం కలుగుతుంది.

### వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ లగ్నానికి శుభగ్రహబలం తగ్గడంవల్ల కొంతవరకు మనస్సు గజిబిజగాయున్నా ముఖ్యకార్యక్రమాన్ని జయప్రదంగా నడుపుతారు. శరీరస్థితి సామాన్యంగా యుంటుంది. ఆర్థిక ఒత్తిడి కన్పడుతుంది. ప్రయాణయత్నం అనుకూలంగా వుతుంది. ధర్మబుద్ధి కలిగియుండాలి. స్వైస్యులేమన్ వద్దు. 27, 28 శుభవర్తమానం, విలాస విహారములయందు శ్రద్ధ.

### మిథునం

(మృగశిర 3, 4 పాదాలు ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఈ వారంలో 27 నుంచిమీకు ఆర్థికరంగాలన్నిట్లో ప్రోత్సాహం కలిగే సూచనలున్నవి. ఉత్తర ప్రత్యుత్తరాలు యెక్కువ అవుతవి. సామాజికకార్యాలు ఉత్సాహంతో సాగించకలుగుతారు. మీ మాదనిలచియుండే నిందలూ, ఆరోపణలూ, ఆగిపోతవి. ఆప్తుల విషయమై యెక్కువగా విచారిస్తారు. ప్రయాణంసాగదు. స్వైస్యులేమన్ కొంత లాభకరం. నూతన యత్నానికి, ముఖ్యపరిష్కారాలకూ, 29, 30, 31 తేదీలు అనుకూలం.

### కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో మీ ఆరోగ్య, ఆర్థికపరిస్థితుల్లో ప్రోత్సాహం, స్వైస్యులేమన్‌లాభం, వృత్తివ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహం కలిగేసూచనలున్నవి. 27, 28 తేదీలలో భోజన, శయనసౌఖ్యం తగ్గినా యత్నకార్యాలను అనుకున్నట్లు సాగించకలుగుతారు. ప్రయాణయత్నంసాగదు. లక్ష్యం పరితప్పకుండా యుంటుంది. శత్రువు సంచించకలుగుతారు.

25, 26 విలాస విహారములలో ఖర్చు. గుర్తవాత్త.

### సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో మీ గ్రహస్థితి ఉత్తమంగా యున్నది. ఆరోగ్యం బాగాయుంటుంది. అంగారక నీక్షణంవల్ల లేనిపోని సందేహాలకు లోనవుతారు. కండ్లు మంటగా యుండడంవల్ల చదువు, పారస్వతపరిశీలన సాగవు. ఆర్థికస్థితి హెచ్చుతుంది. కుటుంబ వ్యవహారాలు, స్థిరాస్తి వ్యవహారాలూ, కొంత మేలు కలిగించగలవు. ప్రయాణం, నూతనయత్నం 30, 31 లో లాభకరం. శరీరసౌఖ్యం తగ్గుతుంది.

### కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

లగ్నాధిపతి రాజ్యంలో చేరినా అంగారకుడు లగ్నాధిపతితో యుండడం లగ్నాన్ని చూడడం, ప్రస్తుత మీ గ్రహబలం తమాషాగానే యుందని కొంతపరిశీలిస్తే గ్రహించకలుగుతారు.

ఈ వారంలో తలపనితలంపుగా మీ ఆరోగ్యం కొంతతగ్గే సూచనలున్నవి. ఆహారవిహారాల్లో జాగ్రత్త అవసరం. అప్పుచేయవలసి వస్తుంది. అనవసరఖర్చులకు లోనవుతారు. ఉద్యోగ వ్యాపారాలకు లోటుకలుగదు. ప్రయాణం సాగదు.

### తుల

(చిత్త 3-4 పాదాలు, స్వాతి, విశాఖ 1-2-3 పాదాలు)

ఈ వారంలో మీ గ్రహస్థితి అన్నిముఖ్యరంగాల్లో కూడా ప్రోత్సాహకరంగా యుండితీరుతుంది. మాతన యత్నారంభం చేస్తామనుకుంటారు. వృత్తివ్యాపారాలూ, ఉద్యోగం మేలు కలిగించకలవు. స్నేహితులు ప్రోత్సాహం కతిగిస్తారు. నూతన మిత్రులు చేరుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల మేలు కలుగుతుంది. శుభవర్తమానం వస్తుంది. ప్రయాణానికి 25, 26 లలో వీలున్నది. అనవసర ఖర్చులు చేస్తారు.

### వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీ ఆరోగ్య ఆర్థికస్థితి ప్రోత్సాహకరంగా యుంటుంది. మంచివారి సహవాసం కలుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాల వల్లా, ప్రయాణంవల్ల మేలుకలిగే సూచనలున్నవి. సమాజంలో గౌరవం ఏర్పడుతుంది. క్రొత్తవులు తొందర కలిగించేయత్నం చేస్తారు. కాని వారి ఆటలుసాగవు. శుభయత్నం అనుకూలం అవుతుంది.

28, 29 అజాగ్రత్త అనవసరఖర్చు.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈవారంలో క్రిందటివారం కొన్నిముఖ్యరంగాల్లో ప్రోత్సాహం కలిగే సూచనలున్నవి. డబ్బు సర్దుబాటు ఏదోవిధంగా చేసుకలుగుతారు. ముఖ్య కార్యక్రమంలో కొంత ఆటంకం, కార్యావలంబం కలిగినా వారాంతంలో ముగించ కలుగుతారు. ఉద్యోగవ్యాపారాలు యథాప్రకారం నడుస్తవి. స్వైస్యులేమన్ అనుకూలించదు. ప

# భారతదేశమునకు అమెరికాసహాయము

## దేశపుబలమును వృద్ధిచేయును

### అమెరికాసంపద విజయసాధనముగా నుండును

గౌ॥ నలినీరంజన సర్కారు ప్రకటన

కలకత్తా, మే 23:—

"అమెరికాకు వస్తుసామగ్రి, యుద్ధపరికరములు శాస్త్రీయజ్ఞానము అపరిమితముగా కలవు. వీనితో అమెరికా యుద్ధములో ప్రవేశించుట చేత మనకు తప్పక విజయము చేకూరును. ఇప్పుడు అమెరికాకును భారతదేశమునకును సన్నిహిత సంబంధ మేర్పడుటవల్లను, అమెరికావారు మనకు విశేషముగా సహాయము చేయుచుండుటవల్లను ఈ దేశమును రక్షించుకొనుటలో భారతదేశము యొక్క బలము వృద్ధియగును" అని అమెరికను పారిశ్రామిక రాయబారవర్గము చేసిన పని విషయమై ఒక ప్రకటన గావించుచు రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యుడగు గౌ॥ నలినీరంజన సర్కారుగారు చెప్పుచున్నారు. సర్కారుగారు గావించిన ప్రకటన యొక్క సంగ్రహ మీ దిగువ నొసంగబడినది: —

మిత్రమండలివారికి విజయము తప్పదు. ఈ విజయమునకు అమెరికా చాలవరకు సాధనభూతముగా నుండును. త్వరగా అమెరికా సహాయము మిత్రమండలి వారికి లభించుట అత్యవసరము.

ఈ యుద్ధమునకై అక్షరాజ్యములవారు చాలకాలము నుండియు సన్నాహములు చేయుచుండిరి. బ్రిటెను అమెరికాల శాంతిసమయ వ్యవస్థ ప్రకారము పని చేయుచుండెను అమెరికా మొన్ననే యుద్ధములో చేరెను. కనుక వెంటనే ఫలితములు కలుగునని మనము తలపరాదు. ఎవరికి యెక్కువ మనుష్యబలము, అర్థబలము, వస్తుసామగ్రి యుండునో వారికి విజయము చేకూరును ఈ వస్తువులను యుద్ధమునకై ఉపయోగించుకొను వేగముమీదగూడ విజయ మాధారపడియుండును.

### అమెరికా వస్తుసంపద

యుద్ధమునకు అవసరమగు సర్వ సహాయము- టాంకులు, ఓడలు, విమానములు, ఫిరంగులు, మందుగుండు సర్వము సహాయము చేతునని ప్రెసిడెంటు రూజువెల్టు బ్రిటెనుకు వాగ్దానము చేసెను. ఈ సహాయము అమెరికా చేయగలిగియున్న దనుట కెట్టి సందేహము లేదు. అమెరికాకు అర్థబలము మాత్రమేగాక, యుద్ధమునకు కావలసిన ముడిపదార్థములు, తయారైనవస్తువులు పుష్కలముగా కలవు.

ప్రపంచములో సప్లయి యగు బొగ్గు, ఇనుము, రాగిలో అమెరికా మూడవవంతు ఉత్పత్తి చేయుచున్నది. ప్రత్తిలో సగము, నూనెలో 2/5 ఉత్పత్తిచేయుచున్నది. 1940 సం॥లో 9,54,000 టన్నులరాగి ఉత్పత్తి చేసెను. దీనిఖరీదు 4,90,00,000 పౌనులు. అనగా గంటకు 109 టన్నులరాగిని అమెరికా తయారుచేయుచున్నది. ఒక సామాన్య గుండులో ½ పౌండు రాగియుండును. అనగా ఒకగంటలో ౧ లక్షలగుండ్లను తయారుచేయరాగి అమెరికాలో కలదు.

శాంతిసమయములో అమెరికా సం॥కు 16 కోట్ల 80 లక్షల టన్నులనూనె ఉత్పత్తి చేసెను. అనగా ఒకగంటలో 3000 గొప్ప విమానములు ఇంగ్లండునుండి బర్లిను వెళ్లి తిరిగి వచ్చుటకు తగినంత పెట్రోలు అమెరికా తయారుచేసెను.

ఈ సామగ్రి మాత్రమేగాక యంత్రములు నైపుణ్యము, నిర్వహణశక్తి అమెరికాలో విశేషముగా కలవు. ఉక్కు, నూనె, యంత్రపరికర పరిశ్రమలు యితర దేశము లన్నిటికంటె అమెరికాలో యెక్కువగా వృద్ధియయ్యెను. యుద్ధములో చేరిన తరువాత ఇవి చాల అభివృద్ధియయ్యెను. ఇంకను విశేషముగా నభివృద్ధి యగుచున్నవి.

### అమెరికా విమానోత్పత్తి శీఘ్రక్రమము

1941 సం॥లో అమెరికా సం॥కు 25 వేల విమానములను నిర్మించుచుండెను. 1942 సం॥లో 60 వేల విమానములు నిర్మించుటకు పూనుకొన్నది. 1943 సం॥లో 125 వేలు తయారుచేయును. శత్రుదేశము లన్నిటిలోను, శత్రు ఆక్రమిత దేశము లన్నిటిలోను కలిపినను ఇన్ని విమానములు తయారుకావు ఒక్క సంఖ్యనే మనము విచారింపరాదు. అనేక క్రొత్తరకముల గొప్ప విమానములు అమెరికాలో తయారుచున్నవి. ఈ విమానములు వేయిమైళ్లువెళ్లి, తమ పనిచేసుకొనినడుము పెట్రోలు పోసుకొనకుండ బయలుదేరిన ప్రదేశము చేరగలిగియున్నవి. ఇంతపెద్దబాంబులుగూడ మనచెవ్వటను లేవు.

### ఓడల నిర్మాణము

ఈ సంవత్సరము 1 కోటి టన్నుల క్రొత్త నావలు నిర్మించి నవకాశము కలదని అడ్మిరిల్ లాండు చెప్పెను. ఈ సంవత్సరాంతమున 50 లక్షల టన్నులనావలు పూర్తియగునని ఆశించుచున్నారు.

1940 సం॥లో తయారయిన యంత్రపరికరములకంటె ఈ సంవత్సరము ఉత్పత్తి యిబ్బడియగును. జపానులో ఉక్కుపంట సం॥కు 80 లక్షల టన్నులు, అమెరికాలో యింతకు 11 రెట్లు హెచ్చు. ఇట్టులే టాంకుల నిర్మాణము, ఫిరంగిగుండ్ల నిర్మాణము, మందుగుండు సామగ్రి ఉత్పత్తి పూర్వముకంటె చాల వృద్ధియైనది.

అమెరికాలో ఫాక్టరీలు స్థాపించి, వెంటవెంటనే ఉత్పత్తి చేయుచున్నారు ఈ విషయము అందరికిని ఆశ్చర్యము గొలుపగలదు. నవంబరులో ఒక అలుమినియము ఫాక్టరీపని ప్రారంభించి మేలో అలుమినియము తయారుచేయుచుండెను. ఐరోపాలో దీనికి 18 నెలలు పట్టియుండెడిది. అమెరికాలో విద్యుచ్ఛక్తియంత్రములు, 90 రోజులలో తయారగును. ఈ పనికి ఐరోపాలో 1 సంవత్సరము పట్టును నేయివిమాన ఇంజనులు తయారుచేయు ఫాక్టరీ నిర్మాణము,మనుష్యులను నియమించుట ఇంజనులను తయారుచేయుట 193 రోజులలో జరిగెనని ఐరోపాయందలి సుప్రసిద్ధ ప్రభువులు మారిలో గారు వ్రాసిరి. కనుక అమెరికా ఫాక్టరీలు నిర్మించి, ఉత్పత్తిచేయుపని ఆశ్చర్యకరముగా జరుగుచున్నది.

### దూరప్రాచ్యములో నష్టములు

దూరప్రాచ్యములోను, బర్మాలోను కలిగిన నష్టములు కొందరనుకొనునట్లు చాలయెక్కువకావు. ఈ నష్టములు పూర్వపుటకు అమెరికా యేర్పాటులు చేసినది.

డచ్చి ఇండీసునూనె నష్టమైనను ప్రపంచమంతటిలో మిత్రమండలి వారి చేతులలో 100 కి 90 వంతులు కలదు. నూనె పరిశుద్ధముచేయు వస్తువులలో 100 కి 80 వంతులు టాంకులలో 100 కి 90 వంతులు మిత్రమండలివారికి కలవు. మలయాతగరము నష్టమగుట విపత్తేకాని యందుకు ప్రత్యామ్నాయముగా అమెరికా మరియొక సాధనము కనుగొనెను. ఇందువల్ల సం॥ కు 5,500 టన్నుల తగరము మిగులును.

ఇదివరకు 12½ గంటలలో తయారగు ఒక ముఖ్య ఆయుధము యిప్పుడు 12½ నిమిషములలో తయారగుచున్నది.

### అరువుకవులు సహాయము

అరువు, కవులు ఆక్షుక్రింద అమెరికా మిత్రమండలి, భారతదేశమునకు సహాయము చేయుచున్నది. ఇందువలన భారతీయులలో అనేక దురభిప్రాయములు కలిగెను. భారతదేశముయొక్క ఆర్థికభవిష్యత్తు అమెరికాకు తాకట్టుచేయబడునని కొందరు తలచిరి. కాని ఈ అభిప్రాయము నిరాధారమైనది. ఋణము పుచ్చుకొన్న దేశములు ఆ ఋణము లెపుడు తీర్చవలెనో ఆక్షులో లేదు. అదిగాక అమెరికా ఉద్దేశ్యములను విచారించుచో యిట్టిభయమునకు కారణముండదు. ప్రజాప్రతినిధి రాజ్యములు అభివృద్ధియై, అక్షరాజ్యములు ఓడిపోవుటకై అమెరికా ఈ సహాయము చేయుచున్నది. అదిగాక యుద్ధానంతరము అమెరికా చాల ఋణములను వదలుకొనెను. వీనిని బట్టి చూచుచో, అరువు కవులు సౌకర్యములను పెట్టుబడిగా అమెరికా తలచునని యనుకొనవీలులేదు. అదిగాక ముందు తాను అభివృద్ధి కావలసినచో అమెరికా ప్రజాప్రతినిధి రాజ్యములకు సహాయము చేయవలెను. ప్రపంచ వాణిజ్యముపై అమెరికాక్షేమ మాధారపడియున్నది. కనుక యీ అనుమానములు నిరాధారములు.

### ఇండియాకు సహాయము

ప్రజాప్రతినిధిరాజ్యములగు బ్రిటెను, చీనా, రష్యాలకు అమెరికా సహాయము చేయుచుండెను. ఇండియా యుద్ధములో యెంత ముఖ్యమో గ్రహించినమీదట అమెరికా మనకుగూడ సహాయముచేయ నారంభించెను. మన దేశములోగల విమానములలో చాలభాగము అమెరికా విమానములే. మన దేశమునకు వారు పారిశ్రామిక రాయబారమును పంపి భారతదేశాభివృద్ధిలో తమకు గల శ్రద్ధ స్పష్టము చేసిరి. అమెరికా పెట్టుబడిదారులు స్వార్థమునకై భారతదేశమును ఉపయోగించుకొనుటకై ఈ రాయబారమును పంపిరని మనవారనుకొనిరి. కాని ఈ అనుమానములను డా॥ గ్రేడీగారు తొలగించిరి గ్రేడీగారు చెప్పినది కాంగ్రెసు మహాసభాధ్యక్షునికి, వాణిజ్యమహామండలి అధ్యక్షునికి సంతృప్తికరముగా నుండెను. అమెరికా విశేషసాధనసంపత్తితోను, శాస్త్రజ్ఞానముతోను, యంత్ర పరికరములతోను ఈ యుద్ధములో ప్రవేశించుటవల్ల మనకు విజయము చేకూరుననియు ఆశించుచున్నాను. అమెరికా సహాయము మనదేశరక్షణమునందు మనలకు చాలబలము కలుగజేయునని గూడ ఆశించుచున్నాను.

# విభజనహక్కును గుర్తించండి

## ఐకమత్యానిబోధించండి

### ఐకమత్యాన్ని బోధించండి

నెహ్రూకు సి. ఆర్. జవాబు

దిండిగల్, మే 23:—

శ్రీ సి. రాజగోపాలాచారి తన ప్రచారాన్నిగూర్చి నెహ్రూగావించిన విమర్శపై ఈ క్రింది ప్రకటనను చేస్తున్నారు:—

కాంగ్రెసు - లీగు - కలహపరిష్కారానికి నేను గావించిన ప్రతిపాదన దేశశ్రేయానికి నిరోధక మని పండిత నెహ్రూ చెప్పియున్నారు. ఇంతకు వేరుగా ఆయన తలచి ఉన్నట్లయితే అ. భా. కాం. సంఘ సమావేశంలో నా ప్రతిపాదనను ఆయన బలపరిచేవాడే. అనంతమైన త్యాగశక్తిచే కాంగ్రెసు నిర్మితమైన దని ఆయన అనుచున్నాడు. ఇది సత్యమే. అందువల్లనే ప్రమాదం ముంచుకు వస్తున్నప్పుడు ఊరికే చూస్తూ కూర్చోవటం మరింత విషాదకరం గాదా?

నెహ్రూ తనచిరమనోరథ మని దేనిని చెప్పినాడో నా పరిష్కారము నంగీకరించిన అది సాధ్యమయ్యెడిది. భారతదేశము యుద్ధములో పాల్గొనాని, చైనా, రష్యాల ఎడగలసాన భూతిని కార్యరూపమున కనపరచవలె నని ఆయన చెప్పెను. ఒకని చిరమనోరథమును తనచియుంచుకొనుటవల్ల ప్రయోజనము లేదు. దానిని మరింత ద్విగుణీకృత మొనర్చుకొనవలసిన సమయమునందు అది గొడ్డుపోయిన లాభములేదు.

### పరిష్కారం

నా ప్రతిపాదన రాజీసూచనమే. మన మనోరథముల దీనిమూలమున కొంతదనుక త్యాగము చేయవలసియున్నదే అనుకొనుడు ఏమియుచేయక ఊరక శత్రువును రానిచ్చిన చిరమనోరథముల నెల్లకాలము బలియొర్చుకొనుటకు బదులు నా ప్రతిపాదనను గ్రాహించిన, మనలనెప్పుడు ఎదుర్కొన్నివి గాకనము నెదుర్కొనుటకు దేశబలముతయు సన్నద్ధమయ్యెడిగదా? ఏప్రాంతమువారు గాని అధికస ఖ్యాకులు విభజనను కోరినచో స్వంత్రత భారతవర్షము కాదనలేదని గాంధీజీ, నెహ్రూజీలు పదే పదే చెప్పుచుండలేదా? ఒకరిని ఒప్పించుటకు విశ్వాసము కలిగించుటకు అడ్డు ఎవ్వరును ఉండజాలరు. మనమిప్రయత్నము లన్నియు చేయవచ్చును. మనమీ హామీగాన మిచ్చినమీదట ఏ ప్రాంతమువారుగాని విడిపోవుటకు బలవంతపెట్టలేము.

### ఐకమత్యం

ఇప్పటినుండి ఐకమత్యము సందేశమును ఎప్పుడుగాని ఆక్షేపించబరిలేదు. భారతదేశమున కుపద్రవము తొలగువరకు అందులకు కృషిచేయదగును. స్వతంత్రప్రభుత్వనిర్మాణముహూర్తమువరకు ఈ ప్రయత్నములు కొనసాగి పవచ్చును. ఐకమత్యము అవసర మని మనమనుచున్న దానిని వదలుకొనుమనట నా సంకల్పముగారు ప్రజలు కోరిన వారి అభీష్టమునకు వ్యతిరేకముగ వర్తింపవలదనియే నట్టి నినదాలను, అధికోత్సాహము శత్రువిజయులపై పొందవద్దని ప్రజలకు పండితుడు చెప్పుచున్నాడు. ఇట్టిమాటలు ఏమిప్రయోజనము? దేశరక్షణను నిర్మించుటకు, అధికారమును కైవసమును చేసుకొనుటకు ఇయన ఒకమార్గమును సూచించిన ఎంతప్రయోజనకరము. అదియే మన నిర్లక్ష్యమునుండి మనల రక్షించగలదు. అదియే పుట్టిలోని స్వాతంత్ర్యమునకు సంధిగొట్టకుండ చేయగలదు.

# విభజన పనికిరాదు

## చెన్నరాష్ట్ర హిందూమహాసభ కార్యవర్గ తీర్మానం

మదరాసు, మే 23:—

డా॥ పి. వరదరాజులునాయుడుగారి అధ్యక్షతను మద్రాసు రాష్ట్ర హిందూ మహాసభ కార్యవర్గంవారు నేడు సమావేశమై భారత అఖండ తత్వమును ఉద్ఘాటించుచు భారతైక్యమును భంగపరుపరాదనియు, విభజనను చెన్నరాష్ట్రీయులు ప్రతిఘటించవలెననియు, సి. ఆర్. ప్రచారమును ఖండించ ఒకప్రచారసంఘమును నిర్మించుటకు నిర్ణయించబడెను.

## శ్రీ గద్దె రంగయ్యనాయుడు ఖండన

మదరాసు, మే 22: —

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు మాకు వ్రాస్తూ ఏప్రేల్ 23 వ తేదీన సి. ఆర్. ఉపన్యాసం విన్నాక, దేశవిభజనకు తాము విముఖులమైనా అనుకూలంగా ఓటుచేయుంటిమనీ, అలహాబాదు నిర్ణయానంతరం సి. ఆర్. వ్యతిరేక ప్రచారం తమకు బాధ కలిగించిందనీ, భారతదేశంలో ఇప్పుడు ఈయన ప్రచారాన్ని చాలమంది హర్షించటం లేదనీ, అలహాబాద్ నిర్ణయానికి కట్టుబడియుండటం న్యాయమనీ తెలియబరుస్తున్నారు.

# భా. మహమ్మదీయులకు చీనా మహమ్మదీయుల సందేశము

(౩)

## చీనా - భారతవిజ్ఞాన సంబంధములు

### చీనా మహమ్మదీయ నాయకుని ప్రకటన

హైదరాబాదు, మే 23:—

చీనాయందలి ముస్లిమ్ సేవలన్ సాల్వేవను ఫెడరేషను ప్రతినిధి యగు అల్లామా మౌలానా ఓటమాన్ వూగారు భారతదేశమునకు సద్భావరాయబారిగా వచ్చి వివిధప్రాంతములలో పర్యటనము గావించుచుండిరి ఇప్పుడు వీరు హైదరాబాదులో నున్నారు వీరు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు.

ఇండియాభారతదేశము లేక మనుటవలన ప్రాచీన విజ్ఞానమునకు కేంద్రములైన రెండు దేశములు మరల నేకముఖముగా పనిచేయుటతటస్థించినది. ఈ రెండు దేశములు శత్రువుండి తమస్వాతంత్ర్యమును, ఆస్తిపాస్తులను రక్షించుకొనుప్రయత్నము యిటీవలిచరిత్రలో నొక ప్రధానఘట్టముగా నున్నది. ఇస్లామతమువలె ఇస్లామ్ సోదరభావముగూడ సైనికార్థుల నెరుంగదు. భారతదేశములోనికి ప్రవేశించినది మొదలు దివ్యమగు నీ సోదరభావమువలన కలిగిన ఆనందము ననుభవించుచున్నాను. అన్ని మతములవారు, హిందువులు, మహమ్మదీయులు, నా యెడల అపరిమితమగు అభిమానము, ఆదరభావము చూపియున్నారు.

### మహమ్మదీయుల భవిష్యత్తు గొప్పదిగా నుండును

హిందువులయొక్కయు మహమ్మదీయుల యొక్కయు పూర్వచరిత్ర చాల గొప్పదిగా నుండెను. ముందు వీరిస్థితి అంతకంటే గొప్పదిగా నుండగల దని నేను నమ్ముచున్నాను. ఈ గొప్పతనమునకు మహమ్మదీయు లెంతయు తోడ్పడిరి. ఈ గొప్పతన మింకను నాడు హైదరాబాదురాష్ట్రమునందు కనబడుచున్నది. హైదరాబాదు భారతదేశములో ప్రధాన మహమ్మదీయరాజ్యము. మహమ్మదీయ విజ్ఞానమునకును, నాగరికతకును నిలయము.

భారతదేశ మహమ్మదీయులకు చీనా మహమ్మదీయుల అభినందనలు ఇందు మూలకముగా తెలుపుచున్నాను. కష్టతరమైన ఈ యాత్రకు గడంగబడియే భారతదేశముయెడల చీనా మహమ్మదీయుల సద్భావమునకు నిదర్శనముగ నున్నది. మహమ్మదీయులు రాజకీయముగా నిన్నాగారి నాయకత్వమునడుచుచుండుట నాకు సంతసము కలిగించుచున్నది. ఇచ్చటినుండి నేను బొంబాయివెళ్లి జిన్నాగారిని చూచి, మా అధ్యక్షునియొక్కయు, చీనా మహమ్మదీయులయొక్కయు సందేశమును ఆయనకు స్వయముగా నొసంగగలను.

మాస్థితి మీకు తెలిపి, మీస్థితి కనుగొనుటకై నేనిప్పుడు వచ్చియున్నాను. వినమ్రభావమున నేను ఈదేశస్థితులను తెలిసికొనగలను. మహమ్మదీయులు నాయెడల చూపు విశ్వాసమునకు ఆర్హుడనై రెండుదేశములమహమ్మదీయుల స్నేహబంధములను బలపరుపగలుగుచో ధన్యుడనయ్యెదను.

చీనావారు ఇండియా తూర్పుసరిహద్దును రక్షించుటకు తమరక్తము ధారబోయుచున్నారు. మిత్రమండలివారికి భారతమహమ్మదీయులు తమ సర్వస్వము సమర్పించుచున్నట్లు నేను కనుగొంటిని. కష్టములో మనము సమానభాగస్వాములుగా నున్నాము విజయములోగూడ మనమిట్టులే సమానభాగస్వాములుగా నుండగలము.

### రాజకీయోద్దేశ్యముతో రాలేదు

భారతదేశ మహమ్మదీయులతో విజ్ఞాన సాంఘికసంబంధములు దృఢముచేయుటకై నన్నిచ్చటికి పంపిరి. మాయెడల అభిమానము కలవారందరికి, ఏమతమువారైనను సరే, మా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఇస్లాముకు విరుద్ధ మనుపనికై నేను రాలేదు. రాజకీయోద్దేశ్యముతో నేను రాలేదు. ఈ దేశములో నేను అతిథిగా నున్నాను. అతిథికి సంబంధించిన ధర్మములు, బాధ్యత నాకు దెలియును. నారాక నాధారము చేసుకొని యెవ్వరును భారత మహమ్మదీయుల సానుభూతి తొలగునట్లు ప్రచారము చేయకుందురుగాక యని ప్రార్థించుచున్నాను. భారతదేశ వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుటకు నాకు హక్కు లేదు. కాని చీనాయెడల సానుభూతి చూపుటలో భారతీయులలో నెట్టి విభేదములను లేవు. నాయెడలగూడ నిట్టి సంపూర్ణాభిమానములోనే భారతీయు లుందురని నేను ఆశించుచున్నాను.

# ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షాఫలితములు

## మెట్రిక్యులేషను పరీక్ష

2 వ తరగతి:—11 17 23 75.

3 వ తరగతి:— 4 6 16 21 22 27 34 35 37 39 45 46 49 56 58 65 66 67 69 73 77 87 88 92 93.

## ఇంటర్మీడియేటు పరీక్ష

1-వ తరగతి:—2 16 20 39 91 119 185 187 190 197 226 244 259 260 274 277 298 319 342 392 497 670 692 699 716 725 726 741 747 758 780 787 794 819 871 872 875 892 894 898 901 904 924 955 961 967 990 1040 1217 1219 1220 1222 1223 1228 1231 1236 1240 1243 1270 1273 1281 1288 1291 1297 1357 1358 1364 1365 1482 1484 1489 1492 1495 1496 1498 1516 1529 1538 1540 1541 1542 1543 1708 1720 1742 1769 1774 1821 1946 1949 1951 1952 1953 1954 1955 1956 1958 1959 1964 1972 1981 1983 2006 2008 2009 2163 2166 2170 2179 2180 2184 2195 2199.

2 వ తరగతి:—5 6 7 9 10 11 13 14 15 24 25 28 31 37 42 64 66 70 71 76 77 78 79 80 90 92 94 98 99 101 107 110 111 113 114 116 120 125 128 188 192 193 198 212 217 223 227 234 240 241 246 247 249 250 252 261 264 271 282 283 284 286 287 289 290 292 299 301 308 311 325 331 333 341 345 346 348 349 360 363 368 374 378 387 395 405 406 407 418 426 429 430 431 438 441 454 455 457 459 465 475 483 484 485 488 493 494 495 496 509 510 671 676 680 681 686 694 696 697 698 711 715 722 728 729 731 738 739 743 748 750 751 752 753 760 764 765 766 767 772 774 776 778 782 789 790 792 793 801 802 804 805 812 818 821 822 824 825 829 836 837 845 849 853 854 856 858 859 860 861 864 869 873 874 877 878 883 884 885 886 889 897 900 902 903 909 917 923 925 928 932 933 936 937 941 942 943 944 945 948 950 956 957 958 959 963 966 969 973 976 978 986 993 994 1001 1003 1004 1008 1010 1014 1017 1018 1020 1021 1022 1024 2025 1027 1028 1029 1037 1215 1216 218 1235 1238 1241 1244 1245 1246 1247 1248 1251 1252 1253 1258 126 1261 1264 1265 1266 1269 1271 1272 1277 1282 1283 1285 1286 1289 1293 1294 1298 1304 1306 1308 1309 1310 1311 1314 1315 1318 1319 1324 1326 1328 1330 1338 1339 1340 1341 1342 1344 1350 1353 1359 1360 1361 1362 1366 1372 1374 1383 1384 1386 1387 1388 1391 1392 1394 1395 1398 1399 1402 1404 1405 1412 1415 1416 1419 1421 1488 1490 1499 1507 1508 1509 1510 1519 1525 1530 1531 1532 1533 1534 1544 1548 1549 1550 1551 1552 1554 1555 1557 1558 1560 1567 1572 1573 1575 1578 1579 1584 1585 1586 1589 1593 1596 1597 1601 1602 1606 1608 1610 1616 1623 1624 1626 1627 1631 1638 1640 1642 1643 1645 1646 1649 1702 1703 1704 1705 1709 1710 1711 1713 1714 1718 1725 1730 1731 1733 1757 1744 1746 1754 1757 1758 1759 1760 1764 1767 1770 1771 1779 1780 1781 1784 1785 1787 1788 1894 1796 1797 1802 1803 1804 1805 1806 1813 1815 1816 1817 818 1822 1826 1827 1831 1838 1840 1842 1845 1847 1850 1851 1852 1857 1858 1859 1861 1863 1865 1870 1945 1950 1970 1971 1973 1975 1977 1988 1989 1992 1994 1995 1999 2004 2007 2011 2012 2015 2016 2020 2021 2022 2027 2036 2043 2053 2055 2059 2062 2075 2084 2085 2086 2088 2089 2090 2092 2093 2094 2096 2101 2102 2104 2158 2159 2160 2164 2167 2168 2174 2177 2183 2186 2189 2190 2194 2197 2205 2206 2210 2212 2214 2215 2238 2239 2248 2250 2257 2267 2268 2272 2275 2276 2277 2283.

పార్టు 1, పార్టు 2, పార్టు 3 లో ఉత్తీర్ణులైనవారి నెంబర్లు రేపు ప్రచురించెదము.

## లారీ జట్కా డీకొనుట

మద్రాసు, మే 23:—

జనరల్ హాస్పిటల్ రోడ్డు మింటుస్ట్రీటు జంక్షనులో మిలిటరీ లారీ, గుర్రబ్బండిని డీకొనెను. బండిలో ఉన్న షేక్ ఖాదర్, రామదాస్ అనువారలకు గాయములు తగిలి ఆసుపత్రిలో చేర్చబడిరి. గుర్రానికి గూడా దెబ్బ తగిలింది.

# భారతవిభజన పాపకార్యము

## బ్రిటిషువారు పోయినగాని భారతైక్యముకుదురదు

### జపానుదాడి భీతిలో రాజగోపాలాచారి కండ్లకుకట్టు ఈసత్యమును మూడలేకున్నాడు

### సి. ఆర్. కు గాంధీజీ జవాబు

అహమ్మదాబాదు, మే 24:—

"తన వాదానికి అనుకూలంగా ఆయన నా మాటలను ఉపయోగించుకున్నా, మా యిద్దరికి ఉప్పుకు కర్పూరానికి ఉండే తేడా ఉన్నది. జపానువాళ్ళను దూరంగా ఉంచటానికని ఉపయోగపడటానికి ఐకమత్యాన్ని కొనుక్కోవటానికి ఇప్పుడే విభజనహక్కు యిచ్చివెయ్యమని ఆయన చెపుతున్నాడు. భారతదేశ విభజనను నే నొక పాపంగా ఎంచుతున్నాను" అని మహాత్ముడు ఈక్రింది ప్రశ్నకు హరిజన్ పత్రికలో సమాధానం ఇస్తూ వ్రాశాడు.

"బొంబాయిలో ప్రతికలవారి సభలో మాట్లాడుతూ మీరు ప్రతిపక్షులు పోట్లాడ నిశ్చయించుకుంటే తప్ప ముస్లింలు కోరిన దాన్ని పుచ్చుకోవచ్చు అని చెప్పినదానికి, శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పేమాటలకు వ్యతిరేకం ఏముంది."

### విభజన ఒకపాపం

దానికి సమాధానంగా మహాత్ముడిట్లు వ్రాస్తున్నాడు. "నాపొరుగువాడు పాపకార్యమొనర్చిన నేను దానిని నివారింపజాలని స్థితి యందున్నాను నిశ్చయము నాప్రకటనయందు దిబిడియున్నది కాని రాజగోపాలాచారిగారి సూచన ఈ పాపకార్యమునకు తోడ్పడుటయగును. నేను అందులకై య్యకొనను అంటే గాకుండా మనలో ఐకమత్యము కుదురకుండునట్లు బ్రిటిషువారు ఈ దేశమునందున్నంతకాలము ఏమైననూ ఐకమత్యము కుదురుట అసంభవం. బ్రిటిషువారు అసహజమగు కృత్రిమ విభేదములను కల్పించి వాటిని స్థిరమొనర్చ ప్రయత్నించుచున్నారు. ఈ పరిస్థితులలో హిందువులు ముస్లింలేగాక, అసంతృప్తిపడిన అన్నిపక్షములవారుగూడా తమ తమ ఇబ్బందులను తొలగించుకొనుటకు, తమకు ప్రత్యేక సౌకర్యముల గూర్చుకొనుటకు బ్రిటిషువారి సహాయము నపేక్షించుచుందురు. అట్టి సహాయమును గూడా పొందుచుందురు. తమ పక్షపు లాభమే దేశ స్వాతంత్ర్యమునకన్న హెచ్చు ప్రాధాన్యమని వారు వాదించుచుందురు.

### ఐకమత్యము - స్వాతంత్ర్యము

ఐకమత్యములేనిది స్వాతంత్ర్యము లేదని నేను చెప్పినమాటలు స్వవచన వ్యాఘాతము అగునా అని కొందరు శంకింపజేయవచ్చును ఐకమత్యములేనిదే స్వాతంత్ర్యములేదను నా మాటలను నా మోహమునే ఎవ్వరును త్రిప్పికొట్టవక్కరలేదు, గాని నా ప్రకటనలో ఒక్క వాక్యమునుగూడా ఉపసంహరించుకొన బలిలేదు. అది స్పష్టమైన కండ్లకు కనిపించుచున్న సత్యములు. ఈ సత్యమును మననముజేయుచు బ్రిటిషువారిదేశమునుండి వదలిపోవలెనను సిద్ధాంతమును నిర్వచించితిని. బ్రిటిషువారు వదలినంతనే మనకు స్వాతంత్ర్యము లభించక పోవచ్చును. దీనివల్ల ఐకమత్యము సాధ్యపడవచ్చునులేనిచో అరాచకం తటస్థపడవచ్చును బ్రిటిషు ఉపసంహరణము ఫలితముగ మరియొకరాజ్యము ఈదేశమును స్వాధీనపరచుకొనవచ్చును. అట్లుగాక సక్రమమగు విధమున, పచ్చికముగ ఈ బ్రిటిషునిర్గమనము జరిగినచో దానియొక్క నైతికబలము అత్యధికముగ నుండును. ఒకగొప్పజాతియొక్క స్థిరమగు మైత్రిని బ్రిటను పొందగలదు.

### బ్రిటిషు ఉపసంహరణ

కావున భిన్నాశయములు భిన్నదృక్పథములు గలవారందరు కలసి భారతదేశమున ఏదేశీయాధిత్యమును తొలగించుటకై సమష్టి ప్రయత్నము గావించుట భయము ఇట్టి సమష్టిప్రయత్నము సాధ్యపడనిచో వివిధ సంఘములకు కుదురురాజీ ఇనుకపై నిర్మించు భవనముబోలె అస్థిరముగ నుండును. కంటికి కనపడు ఈవగ్గసత్యము జపాను వాడిభయమువల్ల రాజగోపాలాచారికి కనిపించుటలేదు స్వాతంత్ర్యమువల్ల అన్నిభయములు అంతరించిపోగలవు. జపానువారి భయముండదు. అరాచకపుభయ మంతకన్న ఉండదు. బ్రిటిషుసింహ ఆగ్రహభయము ఉండదు.

## మద్రాసులో ఎ. ఆర్. పి. ప్రాక్టీసు

### బుధవారం జరుగుతుంది

మద్రాసు, మే 23:—

మద్రాసు ఫోర్టుశివారులో 27 వ తేదీ బుధవారం ఉదయం 8 గం. ల మొదలు ఒక ఆరగంటసేపు విమానదాడి హెచ్చరిక జరుగుతుంది. ప్రజలు అచ్చాదనగైకొనాలి. మా మూలుగనే హెచ్చరిక జరుగుతుంది.

# దీనబంధుస్మారకనిధి

## 5 లక్షలిచ్చినదాతలకుకృతజ్ఞత

### గాంధిమహాత్ముని అభినందనములు

అహమ్మదాబాదు, మే 24:—

గాంధిమహాత్ముడు నేటి హరిజన్‌లో యిట్లువ్రాయుచున్నాడు:—

సర్దారు వల్లభాయిపటేలు, సేఠ్ ఘనశ్యామదాసు బిర్లాగారు నేను బొంబాయి వచ్చి యెనిమిదిరోజులుంటే గాని దీనబంధు స్మారకనిధి వసూళ్లుకావని వ్రాస్తినే నక్కడికి పోయి ఉంటిని. వారిప్రయత్నములు అఖండమగు జయము గాంచెనని హరిజన్ పాఠకులకు దెలియజేయుటకు నాకు సంతసమగుచున్నది. పత్రికలద్వారా చేసిన విజ్ఞప్తి మీద 60 వేలు మాత్రము వసూలయ్యెను. ౫ లక్షలకుగాను మిగిలిన మొత్తమంతయును యీ యెనిమిదిరోజులలో పడ్డకష్టం మూలంగానే పూర్తి అయినది. నేను బొంబాయికి వచ్చేవసూళ్లకు పోయినా నాకు ఆశాభంగమేమీ కలుగలేదు. దాతలు యింతకు దాతృత్వమును జూపినందులకు నేను యెంతయు కృతజ్ఞుడను. వారు నా భారమును తీర్చిరి. వారుచేసిన ధర్మము అత్యుత్తమమైన దని నేను స్పష్టముగ చెప్పగలను. దీనబంధు స్మారకనిధి గురుదేవు కోరికపై ప్రారంభింపబడెను. గురుదేవు మరణముతో నిది గురుదేవు స్మారకనిధియే యయ్యెను. ఇందు దీనబంధు స్మారకనిధియేకమయ్యెను. రెంటి ఆదర్శమును ఒకటే. ఈ విరాళములను వసూలు చేసి శాంతినికేతనము బాకీలను తీర్చవలెను. ముఖ్యముగా భవననిర్మాణమున కుపయోగించవలెను. ఈ విరాళములను ధనవంతులైనవారే గాక భారతదేశమంతటినుండియు నెందరో తెలియనివారు గూడ పంపి అన్నిజాతుల వారును పార్సీలు, క్రిస్టియనులు, యూదులు, ముస్లిములు, హిందువులు విరాళములు లిచ్చిరి. నేను నాతోబాటు యీవిజ్ఞప్తిపై సంతకములుచేసినవారిపక్షమునను నాపక్షమునను దాతలకు యీభూరిఉదారవిరాళము లొసంగినందులకు కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను. ఈవిరాళముల వసూళ్లనేర్పాటు చేసి కష్టపడి జయప్రద మగునట్లుచేసిన మిత్రులకుగూడ కృతజ్ఞతను దెలుపుచున్నాను.

(అ. ప్రె.)

# గ్రామాలప్రజలు చలింపరాదు

## అస్సాంవాసులకు మహాత్మాగాంధీ హితము

### కాంగ్రెసువారి కర్తవ్యం

వార్ధా, మే 23:—

అస్సాంవాసులును, రంగూన్ మెయులు సంపాదకులును అగు భట్టాచార్జీ గాంధీజీని ఇవాళచూచి బర్మా జపాను ఆక్రమణానంతరవిమర్శనలనుగూర్చి ముచ్చటిస్తూ ఆసాంపరిస్థితులుగూడా చర్చించారు.

కాంగ్రెసువారులు తమవిధులను సక్రమంగా నిర్వర్తించాలనీ, ప్రజ లెంతమాత్రం చలింపకుండా, తమను రక్షించుకుంటూ గ్రామాలను స్వయంపోషకంగా ఉంచుకోవాలని గాంధీ చెప్పారు.

ఇతర రాష్ట్రాలనుంచి నిస్సహాయులైన కాంగ్రెసువారులను అస్సాంకు పంపి అక్కడ పరిస్థితులు తెలుసుక